

నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

శనివారం
8-6-2024
పేజీలు 6

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం


## ఎన్నికల్లో విశాఖ జర్నలిస్టుల సహకారం సూపర్

- ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున
- జర్నలిస్టుల సంక్షేమానికి అనేక విధాలుగా కృషి చేశామని వ్యాఖ్య
- మీడియా ప్రశంసనీయ పాత్ర పోషించింది : సీపీ డా.ఎ. రవిశంకర్



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రక్రియ నిర్వహణలో జిల్లా యంత్రాంగానికి జర్నలిస్టులు ఎంతో సహకరించారని, పొరపాట్లు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారని, వారి సహకారం మరువలేనదని జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. ఎన్నికల జాబితా రూపకల్పన, సవరణ ప్రక్రియకు సంబంధించి అనేక కథనాలు ప్రచురించటం ద్వారా పొరపాట్లను సవరించేలా యంత్రాంగానికి మార్గదర్శకం చేశారని అన్నారు. వివిధ మార్గాల్లో జిల్లా యంత్రాంగానికి సహకారం అందించిన మీడియా మిత్రులందరికీ కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ సజావుగా, విజయవంతంగా జరిగిన నేపథ్యంలో జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో కలెక్టరేట్ మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. జర్నలిస్టులు అందించిన సహకారాన్ని, సేవలను కొనియాడారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి ఎన్నో విధాలుగా సేవలందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి యంత్రాంగం తరఫున అనేక విధాలుగా కృషి చేశామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. చాలా మందికి హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించామని, ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. సంజీవని నిధి ద్వారా అవసరమైన వారికి ఆర్థిక సాయం కూడా అందించామని గుర్తు చేశారు. ఇళ్ల స్థలాల జారీ ప్రక్రియకు సంబంధించి పలు సమావేశాలు నిర్వహించి సానుకూల నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. వారి సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని ఇప్పటికే పలు దఫాలుగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని, జూలై ఒకటో తారీఖు నుంచి ఆరోగ్య పరీక్షలు మిగతా 2లో

# రూ.20లక్షలివ్వకపోతే.. చంపేస్తాం!

-మీ పిల్లల్ని చంపేస్తామంటూ కిడ్నాపర్ డ్రామా హెచ్చరికలు -పీఎం పాలెం పోలీసుల్ని ఆశ్రయించిన బాధితులు -మాటు వేసి పట్టుకున్న పోలీసులు -విలేకర్లతో నార్త్ ఏసీపీ సునీల్



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** రూ.20లక్షలివ్వకపోతే మీ పిల్లల్ని చంపేస్తామంటూ వచ్చిన వీడియో కాల్ ఉదంతంపై బాధితుడు విశాఖ పోలీసుల్ని ఆశ్రయించగా, మాటు వేసి పీఎం పాలెం పోలీసులు నిందితుడ్ని అరెస్టు చేశారు. ఇదే విషయాన్ని శుక్రవారం నార్త్ ఏసీపీ బి.సునీల్ మీడియాకు స్టేషన్ వద్ద వెల్లడిరచారు. మధురవాడ ప్రాంతానికి చెందిన పోతిన వెంకట రావు అనే వ్యక్తికి వాట్స్ ఆప్‌లో పదేపదే బెదిరింపు ఫోన్లు వస్తుండడంతో ఆయన పోలీసుల్ని ఆశ్రయించారు. తనకిద్దరు పిల్లలు ఉన్నారని, అందులో ఒకర్ని చంపేస్తామంటూ అగంతకుడు బెదిరిస్తున్నాడని ఫిర్యాదిచ్చారు. దీంతో పోలీసులు తెలివిగా వ్యవహరించారు. రూ.5లక్షల మొత్తం కనిపిస్తున్నట్టుగా మిగతా 2లో

## సమిష్టిగా సాగుదాం

- జనసేనను మరింత బలోపేతం చేద్దాం
- భారతదేశ రాజకీయాల్లో జనసేన పార్టీ విజయం ఓ చరిత్ర
- పవన్ కళ్యాణ్ త్యాగమే వైసిపి విముక్తి ఆంధ్రప్రదేశ్ సాధ్యమైంది
-ఈ ఎన్నికల్లో జనసేన ఓటింగ్ శాతం 30 పెరిగింది



**శ్రీకాకుళం, జూన్ 7, మేజర్‌న్యూస్:** సమిష్టిగా సాగుదాం జనసేన పార్టీని మరింత బలోపేతం చేద్దామని, ఈ విజయాన్ని బాధ్యతగా తీసుకొని ముందుకు సాగుదామని జనసేన పార్టీ ప్రచార కమిటీ ఉత్తరాంధ్ర సమన్వయ కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ దానేటి శ్రీధర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో పవన్ కళ్యాణ్ చేపట్టబోయే ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రతి నియోజకవర్గ నుంచి బస్సును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నగరంలోని 80 అడుగుల రోడ్ లో ఉన్న బృందావనం హోటల్ లో జనసేన పార్టీ విజయోత్సవ ఉమ్మడి జిల్లా మహాసభను పార్టీ జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ భారత దేశ రాజకీయాల్లోనే జనసేన పార్టీ సాధించిన విజయం ఓ చరిత్రని కొనియాడారు. పవన్ కళ్యాణ్ సాగించిన పోరాటం వల్లే కూటమి అభ్యర్థులు అందరూ అత్యధిక మెజార్టీలు సాధించడానికి సాధ్యమైంది అన్నారు. పవన్ కళ్యాణ్ చేసిన త్యాగం వల్లే కూటమికి గొప్ప విజయం వరించింది అని పేర్కొన్నారు. వైసిపి విముక్తి ఆంధ్రప్రదేశ్ నినాదంతో ముందుకు సాగి వంద శాతం పవన్ కళ్యాణ్ సక్సెస్ అయ్యారని వివరించారు. ఎన్నికలకు వెళ్లే సమయంలో పది శాతం ఓటింగ్ ఉన్న జనసేన పార్టీకి లెక్కింపు అనంతరం 30 శాతానికి పెరిగిందని చెప్పారు. రానున్న 2029 సార్వత్రిక ఎన్నికల్లో ఈ 30 శాతాన్ని 60 శాతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని చెప్పారు. పార్టీలో వర్గ విభేదాలకు గ్రూపులకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. 2029 లో పవన్ కళ్యాణ్ ను సీఎం చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని జనసైనికులను కోరారు. పట్టుదల, అంకితభావంతో పనిచేసిన జనసేన నాయకులకు, మిగతా 2లో

## మోదకొండమ్మ జాతర విజయవంతం చేయండి

-భక్తులకు సౌకర్యవంతమైన ఏర్పాట్లు -5 రోజులు భారీ వాహనాలు నిషేధం : జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత

**పాడేరు, మే 7, మేజర్‌న్యూస్:** ఈనెల 9,10, 11 తేదీలలో నిర్వహించ నున్న ఉత్తరాంధ్రా ఇలవేల్పు, గిరిజన ఆరాధ్య దైవం మోదకొండమ్మ జాతరను విజవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. అమ్మవారి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేసారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేసి జాతరను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అమ్మవారి ఘటాలు శతకం పట్టుకు తరలింపు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, రవాణా సౌకర్యాలు, విద్యుత సదుపాయాలు, భోజన వసతి సౌకర్యాలు ఏర్పాట్లు, వైద్య సేవలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తాగునీటి సమస్య లేకుండా మంచి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి తాగునీటిని సరఫరా చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులకు సూచించారు. క్లోరినేషన్ చేసిన మంచినీటిని సరఫరా చేయాలని చెప్పారు. వంటగ్యాస్ సమస్య లేకుండా వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయాలని చెప్పారు. జాతర సంధ్భంగా అదనపు సిబ్బందిని నియమించి మెరుగైన పారిశుధ్యపు పనులు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. తగినన్ని బస్సులను నడపాలని ఆర్టీసి అధికారులకు చెప్పారు.

భారీ వాహనాలు నిషేధం

జాతర సమయంలో భారీ వాహనాలు ఘాట్రోడ్డులో ప్రయాణం నిషేదించామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేసారు. నాలుగైదు రోజులు భారీ వాహనాలను అనుమతించ వద్దని పోలీసు, రహదారులు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రైవేటు వాహనాలు పరిమితికి మించి రవాణా చేయకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆర్టిఓ అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 750 మంది పోలీసులతో పోలీసు బంధోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఆలయం వద్ద, శతకం పట్టు, సినిమాహాలు సెంటర్లలో పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు చేయాలని చెప్పారు. కంట్రోల్ రూమ్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**వాహనాల పార్కింగ్**

ఉత్సావాలకు వచ్చే భక్తుల వాహనాలకు మూడు ప్రదేశాలలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు ఎస్పీ ధీరజ్ స్పష్టం చేసారు. విశాపట్నం నుండి మిగతా 2లో



## ప్రభుత్వ ఆస్తులపై దాడులు దురదృష్టకరం

- ప్రజాస్వామ్యంలో విధానపరమైన చర్యలు తప్ప, విధ్వంసకర చర్యలకు తావు లేదు : జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**విజయనగరం బ్యూరో, జూన్ 7, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఆస్తుల పై దాడులు దురదృష్టకరమని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో అయన మాట్లాడుతూ జ నిన్న విజయనగరం కేంద్రంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి పరిసరాలలో కూటమి నాయకులు విధ్వంసకర సంఘటనలు పాల్పడడం చాలా బాధాకరమని, ప్రభుత్వ ఆస్తులపై దాడులు దురదృష్టకరమని అన్నారు. కొత్తవలస మండలం ఉత్తరా పల్లి గ్రామంలో గ్రామ సచివాలయం మరియు రైతు భరోసా కేంద్రంలో శిలాఫలకాలు ధ్వంసం చేసి ప్రభుత్వ ఆస్తికి నష్టం చేకూర్చడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్యని అన్నారు. ప్రజాస్వామ్యంలో విధానపరమైన చర్యలే తప్ప, విధ్వంసకర చర్యలకు త్రావు లేదని తెలిపారు.. ఈ విధ్వంసకర ఘటనలను జిల్లా అధికారి యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లామని, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేలా జరిగిన ఈ దాడులపై చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. జిల్లాలో అక్కడక్కడ మా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసే వాతావరణము కలిగించినప్పటికీ.. మా కార్యకర్తలను సమన్వయంగా వ్యవహరించాలని

## 'కంటైనర్ పోర్టు పని తీరు సూచీ'లో టాప్-20లో విశాఖ పోర్టు

**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** ప్రపంచ బ్యాంక్ రూపొందించిన కంటైనర్ పోర్టు పని తీరు సూచీలో విశాఖ పోర్టు 18వ స్థానం సాధించి నూతన అధ్యాయాన్ని సృష్టించింది. విశాఖ కంటైనర్ టెర్మినల్ ఈ నూతన మైలురాయిని చేరుకోవడంలో అత్యద్భుత ప్రతిభను కనబర్చింది. కంటైనర్ పోర్టు పని తీరు సూచీల్ని లెక్కించడంలో పూర్తిగా నౌక బెర్తింగ్‌పై దృష్టి పెడుతుంది. పోర్టులు కంటైనర్ పోర్టుల్ని ఎలా నిర్వహిస్తాయి? అనే మిగతా 2లో



## బదిలీలంటూ రూ. 100 కోట్లు బొత్స మెక్కేశారు

-మాజీ మంత్రి బొత్స సత్యన్నారాయణపై కేసు పెడతాం -ఆయన నొక్కిన మొత్తాన్ని కక్కిస్తాం -టీడీపీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జీ



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్ న్యూస్:** మాజీ మంత్రి బొత్స సత్యన్నారాయణపై కేసు పెట్టాలి అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా ఎలాంటి బదిలీలు చేయకూడదని, అయితే నిబంధన లకు విరుద్ధంగా ఉపాధ్యా యుల నుంచి భారీ ఎత్తున దోపిడీ చేసి నంగనాచి కబుర్లు ఆడుతున్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పెద్ద దోపిడీ దారుడని. అతని గత చరిత్ర ద్వారా తెలుస్తుందన్నారు. టీచర్లను బదిలీ చేస్తామని రూ. 3 నుంచి 6 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. వారి నుంచి అక్రమంగా రూ. 50 నుంచి 100 కోట్లు కొట్టేశారని, టీచర్లు ఇప్పటికే చాలా మంది ఫిర్యాదు చేశారన్నారు. అందుకే ఈ అవినీతి డొంక కదలాలంటే బొత్స అండ్ టీమ్ పై కేసు కట్టాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం కుంభకోణంలో ఉన్న వారిని వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రజలు కూటమి చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా విజయం అందించారని ఆనందం వ్యక్తం చేశారు. గాజువాక ప్రజలు నాకు రాష్ట్రంలోనే రికార్డ్ స్థాయిలో అత్యధిక మెజారిటీ ఇచ్చారని తెలిపారు. టీచర్ల బదిలీ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన బొత్స సత్యనారాయణ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీచర్ల తరఫున మేమూ కూడా పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. తప్పనిసరిగా బొత్స టీమ్ పై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని డిపార్ట్మెంట్ ల్లోనూ ఈ తరహా కుంభకోణాలు జరిగాయని, వాటిపైనా దృష్టి పెడతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సీజ్ చేసిన బైక్.. రౌడీ షీటర్ చేతికా..!

- స్టంట్‌లు చేస్తూ స్టేషన్ చుట్టూ చక్కర్లు కొట్టిన షీటర్
- సోషల్ మీడియాలో విశాఖ ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్ వీడియో వైరల్
- విచారిస్తున్న ఉన్నతాధికారులు





**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** అసాంఘిక శక్తుల పీచమణచాల్సిన పోలీసులు రౌడీషీటర్‌తో జతకట్టిన ఉదంతమిది. సీజ్ చేసిన వాహనాన్ని రౌడీషీటర్ చేతుల్లో పెట్టడం, అదే వాహనం సదరు షీటర్ స్టంట్‌లు చేయడం, ఇప్పుడా వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో విశాఖలోని ఫోర్త్‌టౌన్ పోలీసులు నాలుక్కర్చుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగానే గత నెల ఆఖరి వారంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. 30మంది సిబ్బంది తాటిచెట్లపాలెం, పోర్టు ఆస్పత్రి ఏరియా, వాంబే కాలనీ తదితర మురికి వాడల్లో ఈస్ట్ ఏసీపీ ఆదేశాలపై సామూహిక మిగతా 4లో

విశాఖ, విజయనగరం జిల్లాల కలెక్టరేట్లలో

## అసైన్డ్ భూముల ఫైళ్లు స్వాధీనం చేసుకోవాలి

- కలెక్టర్ మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మపై నిఘా ముమ్మరం చేయాలి : జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ డిమాండ్




2లో

## విషమంగా 'ఈనాడు' రామోజీ ఆరోగ్య పరిస్థితి

-వెంటిలేటర్ పై కొనసాగుతున్న వైద్య చికిత్స -ఆందోళన చెందుతున్న అభిమానులు, సిబ్బంది

**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఈనాడు దినపత్రిక ఎడిటర్ చెరుకూరి రామోజీరావు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని స్టార్ హాస్పిటల్‌కు తరలించారు. కొన్నాళ్లగా ఆయన అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఆయనకు వైద్యులు స్టంట్ మిగతా 2లో



# ఐసీసీతో నాలుగేళ్లు భాగస్వామం పునరుద్ధరన

**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** మరొక నాలుగేళ్ల కోసం సీగ్రామ్ రాయల్ స్టాగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)తో తన సంబంధాన్ని విస్తరించిందని మీడియా ప్రతినిధి తెలిపారు. క్రికెట్ తో క్రీడల అంతర్జాతీయ అభిమానుల వర్గంతో బ్రాండ్ కు గల నిబద్ధతను శక్తివంతం చేసిందని 2027 చివరి వరకు కొనసాగే ఈ భాగస్వామం వెస్ట్ ఇండీస్ యుఎస్‌ఏలో జరిగే ఐసీసీ పురుషుల టి20 ప్రపంచ కప్‌తో అధికారిక మద్దతుదారుగా రాయల్ స్టాగ్ హోదాను విస్తరించిందని. బ్రాండ్ 2018 నుండి 2023 మధ్య ఐసీసీతో విజయవంతమైన అయిదేళ్ల భాగస్వామ్యం తరువాత ఈ విస్తరణ జరిగిందన్నారు . క్రికెట్ ఎల్లప్పుడూ రాయల్ స్టాగ్ కోసం కీలకమైన వినియోగదారులు నిమగ్నమ వడానికి ఐసీసీతో బ్రాండ్ తో ప్రపంచ ఉత్తమమైన క్రికెటర్స్ రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ లతో నిరంతర సంబంధానికి మూలస్థంభంగా నిలిచిందన్నారు. కార్తీక్ మోహీంద్ర, ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పెర్నాడ్ రికార్డ్ ఇండియా మాట్లాడుతూ రాయల్ స్టాగ్ ఎల్లప్పుడూ తన బ్రాండ్ సిద్ధాంతం 'లివ్ ఇట్ లార్జ్' సిద్ధాంతాన్ని అనుసరించిందని ప్రజలు పెద్ద కలలు కని, తమ సొంత అదృష్టానికి తామే బాధ్యులుగా ప్రేరేపించిందని, ఐసీసీతో మా ఆనందకరమైన భాగస్వామాన్ని పునరుద్ధరించడానికి మేము సంతోషిస్తున్నా మన్నారు. ఐసీసీ ఛీఫ్ కమర్షియల్ ఆఫీసర్, అనురాగ్ దహియా మాట్లాడుతూ ఐసీసీ మరొక నాలుగేళ్ల వరకు రాయల్ స్టాగ్ తో తన భాగస్వామాన్ని విస్తరించడానికి ఆనందిస్తోందన్నారు.

# సీఎం చీఫ్ సెక్రటరీగా ముద్దాడ రవిచంద్ర



**నరసన్నపేట, జూన్ 7, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట నియోజకవర్గం జలుమూరు మండలం సవిరిగాం గ్రామానికి చెందిన ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రకు అరుదైన అవకాశం లభించింది. ఏపీ ముఖ్య మంత్రి చీఫ్ సెక్రటరీగా మరియు సీఎంఓ కార్యాలయం చీఫ్ గా నియమించారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి స్వీకారం అనంతరం ఆయన బాధ్యతలను స్వీకరిస్తారు. ఈ క్రమంలో సవిరిగాం వాసికి అరుదైన అవకాశం రావడంతో జిల్లా నియోజకవర్గ మండల ప్రజలు, సవిరిగాం గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.

## ఈ పోస్టు ద్వారా విజేతలకు
# శుభాకాంక్షలు తెలిపే అవకాశం
### పోస్టల్ సూపర్డెంట్ బాబురావు

**పార్వతీపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** దేశంలో తమ తమ పరిధిలో ఉన్న అభిమాన మేతలకు ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో విజేతగా నిలిచిన నాయకులకు అభిమానులు ఈ పోస్ట్ ద్వారా అభినందనలు శుభాకాంక్షలు తెలిపే అవకాశాన్ని తపాలా శాఖ అందుబాటులోకి తీసుకువచ్చిందని పార్వతీపురం పోస్టల్ సూపరింటెండెంట్ రెడ్డి బాబురావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే ప్రజలు అభిమానులు పది రూపాయలు చెల్లించి సమీపంలోని తపాలా కార్యాలయంలో ఈ పోస్టు ద్వారా తమ తమ ప్రియతమ నేతలకు శుభాకాంక్షలు తెలియజేయవచ్చని పేర్కొన్నారు. ఇలా తెలిపిన అభినందనలు నేరుగా తమ నేతకు సందేశాలుగా చేరుతాయని ఈ సదవకాశాన్ని ఉత్సాహవంతులు ఆసక్తిగలవారు వినియోగించుకోవాలని ఆ ప్రకటనలో కోరారు.

## మిత్రులు, కార్యకర్తలు,
# శ్రేయోభిలాషులే నా కుటుంబసభ్యులు
### ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ఎన్ రాజు



**చోడవరం, జూన్ 7, మేజర్‌న్యూస్:** చిన్నప్పటి నుండి నన్ను నడిపించే మిత్రులు, కార్యకర్తలు శ్రేయోభిలాష లే మా కుటుంబ సభ్యులని స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్.ఎస్ ఎన్ రాజు అన్నారు. పట్టణంలోని వెలమ వీధిలో రాష్ట్ర తెలుగు రైతు సంఘం ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు ఆధ్వర్యంలో టిడిపి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజును శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత ధర్మ శ్రీ తన కుటుంబ సభ్యులందరూ కలిసి ఎన్నికలలో ప్రచారం చేశారని, తనకు మాత్రం చిన్నప్పటి నుండి తోడునీడగా ఉన్న తన మిత్రులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులు అండగా ఉండి అపూర్వ విజయాన్ని అందించారని ఈ మేలు తన జీవితంలో మర్చిపోలేను అన్నారు. తనకు రాజకీయ గురువు సకురు పెంటారావు అని, పేదవాడికి కష్టం కలిగితే, ధర్మం న్యాయం వైపు, పేదవాడి పక్షాన నిలబడటం మాజీ ఎమ్మెల్యే మిలిటరీ నాయుడు నుంచి నేర్చుకున్నాను అని, నీతి నిజాయితీకి మాజీ మంత్రి బలిరెడ్డి సత్యారావు ద్వారా నేర్చుకున్నాను అని వీరి ముగ్గురు తనకు ఆదర్శం అన్నారు. ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెదబాబు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, మాజీ ఎంపీపీ కొండ తల్లి, జి కృష్ణవేణి, లక్ష్మీనారాయణ , దేవరపల్లి వెంకట అప్పారావు, మాదిరెడ్డి వెంకట్రావు, ముడుసు గోవిందా, టి శ్రీను, బొడ్డపాటి లక్ష్మణరావు భారీ సంఖ్యలో కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీశయనుల సంక్షేమానికి కృషిచేస్తా
### ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం టౌన్, జూన్ 7, మేజర్‌న్యూస్:** కూటమి అభ్యర్థి గొండు శంకర్ ఘన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అరసవల్లి శ్రీశయన సంఘ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. శ్రీశయన సంఘ నాయకులు రాయిపల్లి అర్జున్ బృందం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు శాసనసభ్యులు గొండు శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి విజయానందాన్ని శ్రీశయన సామాజిక వర్గంతో పంచుకున్నారు. అనంతరం సంఘ నేతలు గొండు శంకర్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నియోజకవర్గంలో తనకు రికార్డు స్థాయి మెజారిటీ రావడానికి శ్రీశయన సామజికవర్గం కూడా భాగస్వామ్యమైందని అన్నారు. తన విజయానికి సహకారం అందించిన వారికి అండగా ఉంటానని, వారి సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగిన ఎమ్మెల్యే థాంక్స్ గివింగ్ యాత్ర



**శ్రీకాకుళం టౌన్, జూన్ 7, మేజర్‌న్యూస్:** తనకు భారీ విజయాన్ని అందజేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపేందుకు గాను ఎమ్మెల్యే గొండు శంకర్ చేపట్టిన కార్యక్రమం థాంక్స్ గివింగ్ యాత్ర. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ నాయకులతో కలసి గొండు శంకర్ గురువారం ఉదయం స్థానిక కోడి రామ్మూర్తి స్టేడియం, పి ఎస్. ఎన్. ఎం. హెచ్. స్కూల్ లను సందర్శించి వాకర్స్ తో మాట్లాడారు. తన భారీ విజయానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా విచ్చేసినా తనను ఆదరించడంతో పాటు ఎన్నికల్లో భారీ మెజారిటీని అందించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తూ వాకర్స్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు. తనపై వారికి వున్న నమ్మకాన్ని వమ్ము కానీయకుండా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని, సమస్యలు పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల ఇంచార్జిలు, అనుబంధ విభాగాలా నాయకులు పాల్గొన్నారు.

# మన కుల వ్యవస్థలో అందరూ గౌరవనీయులే

**అచ్చుతాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం ఒక చెట్టుకు అనేక కొమ్మలు ఉంటాయి. చెట్లు పెరిగేకొద్దీ ఒక కొమ్మతో వేరొక కొమ్మకు దూరం ఏర్పడవచ్చు, కానీ....వాటన్నిటి మూలం... ఒకే చెట్టు అనే విషయాన్ని మనం మర్చిపోకూడదు. అంటే వారి వారి గుణములను బట్టి వారు చేసే పనులను బట్టి ఈ కుల వ్యవస్థ ఏర్పాటు ఏర్పరచబడిందని "సమరసతా సేవా ఫౌండేషన్ " యలమంచిలి ఖండ సంయోజకులు బి వి రమణ అన్నారు. కొండకర్ల రామాలయంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఈ నెల 10 నుండి 25 వరకు ఇంటింటా ధర్మ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని, ప్రతి గ్రామంలో దేవాలయం కేంద్రంగా వారం వారం భజన, ఏకాదశి నగర సంకీర్తన, ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి, జరుగుతూ ఉండాలని, తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ పాల్గనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి ఖండ కొల్లి అప్పారావు,మండల సంయోజకులు



గుడివాడ రమణ, సహసంయోజకులు ఆడారి త్రినాథ్, చోడపల్లి సత్యం, కొండకర్ల ఎంపీటీసీ కట్టుమూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఎన్నికలు విజయవంతం - అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు
### కలెక్టర్ నిశాంత్ కుమార్



**పార్వతీపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** సాధారణ ఎన్నికలను ప్రశాంతంగా, సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పనిచేసిన, సహకరించిన అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ అభినందనలు తెలిపారు. గురువారం రాత్రి ఎన్నికల విధులలో పాల్గొన్న సిబ్బందిని అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో . జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో రెవిన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖతో సహా జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసారని, వారికి శాఖాపరంగా, వ్యక్తిగతంగా అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేసారని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించడం చాలా సంతోషదాయకమని ఈ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ప్రతి ఉద్యోగికి అభినందనలు తెలిపారు. మీడియా చక్కటి సహకారాన్ని అందించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, పార్వతీపురం ఐ టి డి ఎ ప్రోజెక్టు అధికారి సి.విష్ణు చరణ్, సీతంపేట ఐ టి డి ఎ ప్రోజెక్టు అదికారి శుభం బన్సల్, జిల్లా రెవిన్యూ అధికారి జి. కేశవనాయుడు, పార్వతీపురం ఆర్ డి ఒ కె. హేమలత, పాలకొండ ఆర్ డి ఒ వి.వి.రమణ, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, ఏఎస్పీ సునీల్ షరోన్, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, కలెక్టరు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తలసముద్రంలో ప్రారంభమైన
# భావన శ్రీనివాస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్
### పారంభించిన పోలాకి సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ

**నరసన్నపేట/పోలాకి, జూన్ 7, మేజర్‌న్యూస్:** భావన శ్రీనివాసరావు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ను తలసముద్రం గ్రామంలో ప్రారంభించారు. టోర్నమెంట్ను ముఖ్య అతిథిగా హాజరైన పోలాకి సబ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ క్రీడాకారులను పరిచయం చేసుకొని టోర్నమెంట్ను ప్రారంభించారు. టోర్నమెంట్ కి 48 టీములు పేర్లు నమోదు చేసుకున్నాయి. ఈ సందర్భంగా ఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెరుగుతుందని, క్రీడలు ఆడటం వల్ల గెలుపు ఓటమి లా మధ్య వ్యత్యాసం తెలియడం వల్ల మానసికంగా దృఢమవుతారని అన్నారు. శుక్రవారం జరిగిన మ్యాచుల్లో బోరుభద్ర పై గాతల వలస విజయం సాధించగా రెండో మ్యాచ్ నరసన్నపేట పై సత్యవరం



విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ వైకుంఠ రావు, దుప్పట్ల మధుసూదనరావు, బొబ్బాది రాము , భావన మల్లి బాబు, దుంద్రు. శ్రీనివాసరావు, దుప్పట్ల శ్రీను, కామేసు, పోతల రమణ,దుబ్బాక గిరి , జయవర్ధన్ పాల్గొన్నారు.

# అరసవిల్లి, శ్రీకూర్మం ఆలయాలను అభివృద్ధి చేస్తా
### ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం టౌన్, జూన్ 7, మేజర్‌న్యూస్:** ప్రసిద్ధి గాంచిన అరసవల్లి, శ్రీకూర్మ ఆలయాలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శాసన సభ్యునిగా విజయం సాధించిన అనంతరం తొలిసారిగా అరసవల్లిలోని శ్రీ సూర్యనారాయణస్వామి వారిని ఆయన గురువారం దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ మర్యాదలతో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ స్వాగతం పలికారు. శ్రీ సూర్యనారాయణ స్వామి వారి దర్శనానంతరం ఆలయ అనివెట్టి మండపంలో స్వామి వారి వేదాశీర్వచనలను, స్వామి వారి ప్రసాదాన్ని ఆలయ అర్చకులు ఆయనకు అందజేసారు.

ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను, ఇంద్రపుష్కరిణిని ఎమ్మెల్యే శంకర్ పరిశీలించి అభివృద్ధి పనుల గురించి ఆలయ సిబ్బంది, ప్రధాన అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయం, శ్రీకూర్మంలోని కుర్మానాధాలయం తన నియోజకవర్గంలో ఉండడం అదృష్టమన్నారు. ఈ రెండు ఆలయాలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అరసవల్లి మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయడం జరుగుతుందని, ఇంద్రపుష్కరిణి అభివృద్ధి పనులు వేగవంతం చేసి వచ్చే ఏడాది రాధాసప్తమికి పూర్తిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు వున్నారు.

# ఇండోర్ స్టేడియంను పరిశీలించిన బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన
### త్వరితగతిన ఇండోర్ స్టేడియం పూర్తి చేయడానికి కృషి

**బొబ్బిలి, జూన్ 7, మేజర్‌న్యూస్:** స్థానిక బొబ్బిలి పట్టణంలో గల ఐటిఐ కాలనీ దరిలో నూతనంగా నిర్మించబడుచున్న ఇండోర్ స్టేడియం ను శుక్రవారం బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పర్యవేక్షించారు. ఆ యొక్క పనులను త్వరగతిలో పూర్తి చేయాలని బొబ్బిలి మున్సిపల్ శాఖ కమిషనర్ శ్రీమతి రామలక్ష్మి మరియు పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కి సూచనలు చేయడం జరిగింది. తదుపరి స్థానిక బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్ ను పర్యవేక్షించి ప్రజల సౌకర్యార్థం కాంప్లెక్స్లో ఉన్న సదుపాయాలు అందులో లోటుపాట్లను తెలుసుకొని రావడం జరుగుతుందని బేబీ నాయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏపీ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మెంబర్ రౌతు రామమూర్తి,



పట్టణ అధ్యక్షుడు రాంబార్కి.శరత్ బాబు, పట్టణ ఫ్లోర్ లీడర్ గెంబలి శ్రీనివాసరావు స్థానిక పట్టణ ప్రస్తుత మరియు మాజీ కౌన్సిలర్లు, కౌన్సిలర్ ప్రతినిధులు ఇతర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌ను
# అభినందించిన బి వి రామ్



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాట ఇచ్చి మడమ తిప్పినా ప్రజలు మాత్రం మాట తప్పకుండా వైఎస్ జగన్ ను గద్దె దించి తగిన విధంగా బుద్ధి చెప్పారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన వంశీకృష్ణ శ్రీనివా స్ యాదవ్ ను అభినందించారు. డాబా గార్డెన్స్ సమీపంలో ఉన్న కృష్ణ గార్డెన్స్ లోని ఆయన కార్యాలయంలో వంశీని కలిసి శాలువా కప్పి సత్కరించారు. వంశీకృ ష్ణ శ్రీనివాస్ యాదవ్ ఒక యోధుడిగా ఉత్తరాంధ్ర ప్రజల ఆత్మగౌరవం నిలిపే విధంగా పోరాటం చేసి ప్రజా విజయం సాధించారన్నారు. ఎప్పుడో ఎమ్మెల్యే కావాల్సిన వంశీ పట్ల వైసీపీ అవమానకరంగా వ్యవహరించి కార్పొరేటర్ పదవికి పరిమితం చేయాలని భావించిందన్నారు. మరోవైపు మేయర్ పదవి ఇస్తామని చెప్పి మరో మోసం చేసిందన్నారు. ప్రత్యక్ష రాజకీయాలలో కొనసాగడం వంశీకి ఇష్టం అయినప్పటికీ ఎమ్మెల్సీ పదవిని కేటాయించిందన్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ పదవి మరో నాలుగేళ్లు ఉన్నప్పటికీ వైసిపి నుంచి బయటికి వచ్చి తన సత్తా ఏమిటో చూపించారన్నారు. మరోవైపు ప్రజలు కూడా వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌కు తిరుగులేని మెజారిటీ తో ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారన్నారు.

# డ్రైవింగ్ లైసెన్సులు జారీ ఆర్టీవో కార్యాలయంలోనే..
### గాజువాక ఆర్టీవో వి. జయప్రకాష్



**గాజువాక, జూన్ 7, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా జూన్ 1వ తేదీ నుంచి డ్రైవింగ్ లైసెన్సులు ప్రైవేటు ఏజెన్సీల ద్వారా పొందవచ్చు అని కేంద్రం తెలపడంతో ప్రజలు డ్రైవింగ్ లైసెన్సును ఎక్కడినుంచి తీసుకోవాలో అని తికమక పడుతున్నారు. ఈ విషయంపై గాజువాక ఆర్టీవో వి.జయ ప్రకాష్ ను గాజువాక సూర్య ప్రతినిధి వివరణ కోరగా డ్రైవింగ్ లైసెన్స్‌ల కోసం టెండర్లు కు పిలవడం జరిగిందని మూడు ఎకరాల స్థలంలో ద్విచక్ర, కార్లు, హెవీ గూడ్స్ వాహనాలకు వేరువేరుగా డ్రైవింగ్ ట్రాక్ ను అభివృద్ధి చేసి ఇస్తే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో ప్రజలకు డ్రైవింగ్ లైసెన్సులు జారీ చేస్తామన్నారు. ప్రైవేట్ ఏజెన్సీలకు ఒక్కొక్క డ్రైవింగ్ లైసెన్స్‌కు ప్రభుత్వం నిర్ణయించిన ధరను చెల్లిస్తామని దాని ద్వారా ప్రైవేట్ ఏజెన్సీకి ఆదాయం వస్తుందన్నారు. అదేవిధంగా 5 ఎకరాల స్థలంలో సుమారు 7 కోట్లు పెట్టుబడి పెట్టి ఫిట్నెస్ సర్టిఫికెట్ల వాహనాల కోసం గ్యారేజ్ తదితర విభాగాలను అభివృద్ధి చేస్తే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ పర్యవేక్షణలో సర్వీస్ అందించి సర్టిఫికెట్లు జారీ చేస్తామన్నారు. అంతేగాని టెండర్లు పాల్గొనకుండా ప్రైవేటు ఏజెన్సీ నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవింగ్ లైసెన్సులు అధికారికంగా ఇవ్వబడదని ఆయన వివరణ ఇచ్చారు. దీనిపై ప్రజలు ఎటువంటి ఆలోచనలు పెట్టుకోవద్దని డ్రైవింగ్ లైసెన్సులు, ఫిట్నెస్, ఇతర సర్టిఫికెట్లు ఆర్టీవో కార్యాలయం నుంచే జారీ చేపడతాయన్నారు. ఆర్టీవో కార్యాలయంలో జరిగే పనులు కోసం ఆర్టీ వో కార్యాలయానే సంప్రదించాలని గాజువాక ఆర్టీవో వి. విజయ ప్రకాష్ తెలిపారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు
### జీఎస్టీ ఆఫీసర్ వి.రమ



**నరసన్నపేట, జూన్ 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నరసన్నపేట గూడ్స్ సర్వీసెస్ టాక్స్ ఆఫీసర్ శ్రీమతి వి. రమ హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రతి విద్యార్థి గ్రంథాలయాన్ని సందర్శించి ఉత్తమ పుస్తకాలను చదివిజ్ఞాన అభివృద్ధిని చేసుకోవాలని, విద్యార్థి విజ్ఞానానికిగ్రంథాలయాలు తోడ్పడతాయని, విద్యార్థులందరూ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవడం, గ్రంథాలయంలో నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవడం సంతోషం అనిపించిందని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు 8 రకాల ఆటలు పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు నరసన్నపేట శాఖ గ్రంథాలయ గ్రంథపాలకులు ఎన్. ఛాయా రతన్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 30 మంది విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి గెలుపు రాష్ట్ర భవితకు మలుపు
### అమ్మవారి మొక్కులు తీర్చుకున్న నాయకులు



**పార్వతీపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** రాష్ట్రం తో పాటు పార్వతీపురం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొంది ప్రజల దీవెనలను పొందిందని కేవలం దుర్గమ్మ అమ్మవారి దీవెనలతోనే ఆశీస్సులతోనే ఘన విజయం సాధించింది అన్న నమ్మకంతో పట్టణంలోని 27 వ వార్డుకు చెందిన పూసల సాయిరాం ఆర్థిక సహకారంతో తెలుగుదేశం పార్టీ నాయకులు 301 టెంకాయలను మొక్కుగా శుక్రవారం ఉదయం తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అరాచక పాలనకు స్వస్తి చెబుతూ ప్రగతి సోపానంగా అభివృద్ధి సూచికగా నిలబడే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బోనెల విజయ్ చంద్ర గెలుపుకు మద్దతుగా నిలిచి మెజారిటీ ఇప్పించారని అన్నారు. ముందుగా మొక్కుకున్న విధంగా పోలీస్ స్టేషన్ నాలుగు రోడ్ల కోడలు వద్ద ఉన్న భవాని మాత అమ్మవారి దేవాలయం వద్ద టీడీపీ బీజేపీ జనసేన నాయకులు, కార్యకర్తలు టెంకాయలను కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీడీపీ కోఆర్డినేటర్ బార్నాల సీతారాం, పట్టణ పార్టీ చైర్మన్ మజ్జి వెంకటేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు గుంట్రెడ్డి రవికుమార్, కౌన్సిల్ సభ్యులు కోల మధు కూటమి పార్టీ నాయకులు శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లాకి నాలుగు మంత్రి పదవులు



**పలాస/మందస, జూన్ 7, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాకి నాలుగు మంత్రి పదవులు. తో పాటు లోకాసభ స్పీకర్ గా శ్రీకాకుళం ఎంపీ కింజరపు రామ్మోహన్ నాయుడు బాబాయ్ కి హోం శాఖ అబ్బాయికి స్పీకర్ శ్రీకాకుళం జిల్లాకి మంచి పరిపాలన వచ్చిందంటూ ప్రజానీకం.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



**విజయనగరం టౌన్, జూన్ 7, మేజర్‌న్యూస్:** ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రజలు దాహార్తిని తీర్చేందుకు చల్లని మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు వి.వి.రాజేష్ తెలిపారు. శుక్రవారం డాబాగార్డెన్స్ సీతారామస్వామి కోవెల వద్ద ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణి కేంద్రం వద్ద ఆయన మాట్లాడుతూ 60 రోజులుగా ప్రజలకు దాహం తీర్చేందుకు ప్రతిరోజూ మజ్జిగ అందజేస్తున్నట్లు చెప్పారు. రోటరీ క్లబ్ ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, పాలిథిన్ వాడకం నిషేధం పై ప్రచారం, శుద్ధజల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో చేపట్టబోయే సేవాకార్యక్రమంల ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అరుణ్ కుమార్ సుదాని,ప్రాజెక్టు చైర్మన్లు కొల్లా సాయిమనోజ్, కృష్ణగోపాల్ అగర్వాల్, బలభద్రుని అశోక్, మంచుకొండ అశోక్, పెంటపాటి కామరాజు, పి.ఎల్.ఎన్.మూర్తి, ధినేశ్ తదితరులు పాల్గొన్నారు.


**మహా విశాఖ నగర పాలక సంస్థ**

**పబ్లిక్ నోటీసు**

**GVMC LAYOUT/APDPMSNo.1086/0011/LP/Z1/2021, Dt.26.02.2024**

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా M/S వర్షిణి వెంచర్స్, సర్వే నెం.23/1, 23/4, 25/1,2,5,20/4,5,6,7,18బి,19,20 ఆఫ్ కాపులుప్పాడ, వార్డు నెం.4 జోన్-1, భీమునిపట్నం మండలం, విశాఖపట్నం జిల్లాలో ఉన్న 38420.72 చ.మీ. (ఎ. 9.493 సెంట్లు) మేరకు గల భూమిని లేఅవుట్ ఆమోదం కోసం దరఖాస్తు చేసి యున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయపు ఆన్ లైను ఫైల్ GVMC-LAYOUT/APDPMS No. 1086/0011/LP/Z1/2021, లో పరిశీలన నిమిత్తం ఉన్నది. కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తం ఎవరికైనా అభ్యంతరాలు/ సూచనలు కలిగి యున్నయెడల ఈ ప్రకటన జారీ చేసిన రోజు నుండి 7 దినముల లోపు జి.వి.యం.సి. కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియజేయలేని యెడల ఎట్టి అభ్యంతరములు/సూచనలు లేవని భావించి సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియజేయడమైనది.

Sd/- కమీషనర్, జి.వి.యం.సి.

# రక్త దానం చేయండి - ప్రాణాలు కాపాడండి

## సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి



**పాడేరు, జూన్ 7, మేజర్‌న్యూస్:** పాడేరు పట్టణంలో రక్తదానం చేయాలన్న ఆసక్తి గల ప్రజలు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. అత్యవసర సమయంలో రక్తం లభించక అనేకమంది ప్రాణాలు కోల్పోతున్న విషయం దృష్టిలో పెట్టుకుని ఈ నెల 9,10,11 తేదీల్లో జరగనున్న మోదకొండమ్మ పండుగ సమయంలో పాడేరు సబ్ కలెక్టర్ ప్రాంగణంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని సబ్ కలెక్టర్ తెలిపారు. గిరిజన ప్రాంతాలలో గల గిరిజన సముదాయాలలో రక్త కొరతల సమస్య పరిష్కారంకై రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ శిబిరం జూన్ 09 నుండి మే 11 వరకు పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరుగుతుందన్నారు. ప్రతి ఏటా మన ప్రాంతంలో రక్త కొరత వలన అత్యవసర వైద్య సేవలు ప్రభావితమవుతు న్నాయని, మోదకొండమ్మ పండుగ సమయంలో ప్రజా సముదాయం ఒక్కటిగా చేరి గొప్పగా వేడుకలను జరుపుకుంటున్న సమయంలో, జీవనదానం అందించడానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి రక్తదానం మూడు ప్రాణాలను కాపాడగలదని ఆమె చెప్పారు. మరిన్ని వివరాలకు 94409 33450 నంబరుకు సంప్రదించాలని ఆమె సూచించారు.

# నాదెండ్ల మనోహర్‌ను కలిసిన నర్సీపట్నం జనసేన నాయకులు

**నర్సీపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** జనసేన పార్టీ పి ఏ సి చైర్మన్, తెనాలిలో ఎమ్మెల్యేగా ఘనవిజయం సాధించిన నాదెండ్ల మనోహర్ ను నర్సీపట్నం నియోజకవర్గ జనసేన నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో ఆయనను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్య చంద్ర మాట్లాడుతూ, జనసేన పార్టీ ఆవిర్భావం నుండి రాష్ట్ర భవిష్యత్తు కోసం జన సైనికులను సమన్వయం చేస్తూ, వెన్నంటి నడిపించిన ఏకైక వ్యక్తి నాదెండ్ల మనోహర్ అని అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా అన్ని నియోజకవర్గాలలో కార్యకర్తలను ఉత్తేజపరచిన నాయకుడన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో 21 మంది శాసనసభ్యులు, ఇద్దరు పార్లమెంటు సభ్యులు విజయం సాధించడంలో ఆయన కీలకమైన వ్యక్తి అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాకిరెడ్డి వెంకటరమణ, తదితర నాయకులు పాల్గొన్నారు.



# అమేజాన్ ప్రైమ్ సభ్యత్వంతో అనేక ప్రయోజనాలు

**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** అమేజాన్ గత 15 నెలలుగా వివిధ ప్రైమ్ సభ్యత్వం ధరల ప్రణాళికలను పరీక్షిస్తోంది. అందువలన భారతదేశంలోని కస్టమర్స్ ఇబ్బందులు లేని, కస్టమర్స్ యొక్క షాపింగ్ ప్రాధాన్యతలకు అనుగుణమైన విజయవంతమైన షాపింగ్ అనుభవాన్ని పొందగలరు. వివధ కస్టమర్ అవసరాలకు సేవలు అందించే వివిధ సభ్యత్వ టియర్స్ మరియు ఆదాయం విభాగాలు ఉన్నాయి. తమ అవసరాలకు ఉత్తమంగా సరిపోయే ప్రైమ్ టియర్ ను అర్హులైన అమేజాన్ కస్టమర్స్ ఎంచుకోవచ్చు. సరికొత్త చేరిక అమేజాన్ ప్రైమ్ షాపింగ్ ఎడిషన్ ను పరిచయం చేసింది. ఇది ఆండ్రాయిడ్ మొబైల్ యూజర్స్ కోసం రూ. 399 వార్షిక సభ్యత్వ ప్రణాళిక. కేవలం షాపింగ్ షిప్పింగ్ ప్రయోజనాలు కోసం మాత్రమే అన్వేషించే కస్టమర్స్ కోసం ప్రైమ్ షాపింగ్ ఎడిషన్ ప్రస్తుతం ప్రత్యేకించి పరీక్షించబడింది. ఈ సభ్యత్వ ప్లాన్ లో డిజిటల్ లేదా వినోద ప్రయోజనాలైన ప్రైమ్ వీడియో లేదా అమేజాన్ మ్యూజిక్ లు ఉండవు. "డిజిటల్ లేదా వినోదపు ప్రయోజనాలను ప్రస్తుతం తీసుకోవడానికి ఆసక్తి చూపించని చాలామంది భారతీయ వినియోగదారులకు ప్రైమ్ షాపింగ్ ఎడిషన్ ఆన్ లైన్ షాపింగ్ ను పరిచయం చేస్తుంది. కాల క్రమేణా, ప్రైమ్ సభ్యత్వం అందించే అన్ని ఇతర ప్రయోజనాలను కూడా వారు తెలుసుకుంటారు," అని జమీల్ ఘని, వైస్ ప్రెసిడెంట్, అమేజాన్ ప్రైమ్ అన్నారు. "భారతదేశం ఎల్లప్పుడూ అమేజాన్ కోసం ఒక ప్రాధాన్యత. దేశవ్యాప్తంగా ఉన్న విభిన్నమైన మరియు విలువ-చైతన్యం కలిగిన కస్టమర్స్ శ్రేణి అమేజాన్ ప్రైమ్ కోసం వినూత్నతకోసం గొప్ప అవకాశాలు అందిస్తారు," అని ఘని అన్నారు. ప్రైమ్ షాపింగ్ ఎడిషన్ పరిమిత సమయానికి లభించే ఆఫర్ మరియు కస్టమర్స్ అందరూ ప్రస్తుతం ఈ ప్లాన్ ని పొందలేరు. కస్టమర్స్ ప్లాన్ ను పొందగలిగినప్పుడు అమేజాన్ కస్టమర్స్ కు తెలియచేస్తుందన్నారు.

# నీట్ 2024 ఫలితాలలో చరిత్ర సృష్టించిన శ్రీవిశ్వ విద్యార్థుల విజయభేరి

## 120కు పై ర్యాంకులు సాధచిన విద్యార్థిని విద్యార్థులను అభినందించిన చైర్మన్ ధర్మరాజు



MAVURU SRAVANI K.ABHISHEK SURYA

**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** విడుదలయిన నీట్ -2024 ఫలితాలలో విశాఖపట్నం శ్రీవిశ్వ జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించి విజయకేతనం ఎగుర వేసారు. నీట్ పరీక్ష ప్రారంభించిన తర్వాత విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా క్లాసులు నిర్వహిస్తూ కొత్త కొత్త ప్రోగ్రాములతో నీ వేరే ఎవరికీ సాధ్యపడిన విధంగా 120 పైగా ర్యాంకుల సాధించి చరిత్ర సృష్టించి చరిత్ర తిరగరాసిన నీటు లో అత్యుత్తమ మార్కులు సాధించడానికి కొత్త కొత్త ప్రోగ్రాములతో స్పెషల్ క్లాసులతో నీటు పరీక్షలకు అనుగుణంగా వ్యవస్థను మలచి నూటికి నూరు శాతం ఎన్సీఈఆర్టీకి అనుగుణంగా అద్భుతమైన శిక్షణ ఇచ్చి ఉత్తమ ఫలితాలు సాధించామని యాజమాన్యం తెలిపారు. ర్యాంకులు సాధించిన శ్రీవిశ్వ విద్యార్థులు కే అభిషేక్ సూర్య (1206130339) 695 మార్కులు సాధించి, జాతీయ 1686 ర్యాంకు ఎం శ్రావణి (1206110340) 690, స్థాయిలో 1628 సాధించడం చాలా ఆనందం. శ్రీవిశ్వ విద్యార్థులు జాతీయ స్థాయిలో 2000 లోపు 2 ర్యాంకులు, 5000 లోపు 10 ర్యాంకులు, 10000 లోపు 20 ర్యాంకులు మరియు 120 మందికి పైగా మెడికల్ సీట్స్ పొందే ర్యాంకులు సాధించి చరిత్ర సృష్టించారు. మన విశాఖపట్నం విద్యాసంస్థ శ్రీవిశ్వ నీట్. 2024 వివిధ కేటగిరిలలో ఫలితాలు 1628, 1686, 2417, 2710, 3154, 3304, 3825, 4321, 4637, 4721, 6063, 6094, 6333, 6594, 6718, 6834, 7132, 8573, 8746, 9691 వంటి అత్యధిక ర్యాంకులు సాధించడం శ్రీవిశ్వ కృషి, పట్టుదలను తెలియజేస్తుంది అని యాజమాన్యం తెలిపారు. 600 695, 690, 680, 678, 673, 671, 669, 665, 657, 652, 648, 645, 641, 637, 635, 633, 632, 629, 628, 627, 625, 622, 617, 615, 614, 613, 611, 610, 605, 602, 600 .మార్కులు సాధించిన విద్యార్థులు 31 మంది ఉన్నారు అని తెలిపారు. నీట్ - 2024 ఫలితాలలో అత్యంత ప్రతిభ చూపారని శ్రీవిశ్వ విద్యాసంస్థల చైర్మన్ ధర్మరాజు డైరెక్టర్ పి సూర్యనారాయణ విద్యార్థులను వారి తల్లితండ్రులను మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఈ సందర్భంగా యాజమాన్యం అభినందించారు. శ్రీ విశ్వ విద్యాసంస్థలలో అత్యుత్తమ శిక్షణ ద్వారా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని చైర్మన్ ధర్మరాజు తెలిపారు..

# ఘనంగా శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పసుపు కుంకుమకార్యక్రమం



**తగరపువలస, జూన్ 7, మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ శ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి పసుపు కుంకుమ కార్యక్రమం సంతపేట- కొత్తపేట గ్రామ పెద్దలు మరియు కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశేషంగా గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొనిఅమ్మవారు ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# స్టీల్ ప్లాంట్‌లో గుర్తింపు యూనియన్ ఎన్నికలు నిర్వహించాలి



**గాజువాక, జూన్ 7, మేజర్‌న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్లో గుర్తింపు యూనియన్ ఎన్నికలు నిర్వహించేందుకు యాజమాన్యం ముందుకు రావాలని ఇంటక్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. ప్లాంట్లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత గుర్తింపు యూనియన్ అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు కార్మికుల సంక్షేమానికి ఏమి చేయలేదని ఆరోపించారు. ఇంటక్ గుర్తింపులో ఉన్న సమయంలో చేసిన కార్మిక సంక్షేమం తప్పా నేటి వరకు కార్మికులకు ఏమి చేయలేదన్నారు. అయితే ఉన్న వాటిని తీసేసిన ఘనత వామపక్షాలు చెందుతు oదని విమర్శించారు. కార్మిక సంక్షేమ విషయంలో ఇంటక్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఉక్కు పరిరక్షణకు నూతన ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్ర రావు, నాయకులు కారు రమణ, అప్పలస్వామి, బీఎన్.రాజు, కొమ్ము ప్రసాద్, గో పాల్రాజు, జి.ప్రభాకర్రెడ్డి, నాయుడు, డి.మోహన్, కొవిరి అవతారం, బీఎంకె.నా యక్, రమణమూర్తి, మంత్రి గోపినారాయణ పాల్గొన్నారు.

# నూతన ఎమ్మెల్యే బేబీనాయనకు అభినందనల వెల్లువ

**బొబ్బిలి, జూన్ 7, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గానికి నూతన ఎమ్మెల్యేగా గెలుపొందిన బేబీనాయనకు, నాలుగో తారీఖు రాత్రి నుంచి అభినందనల వెల్లువ కొనసాగుతోంది.ఒకవైపు తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలు తండోపతండాలుగా బొబ్బిలి కోటకు చేరుకొని,ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.ఎన్నికల కోడ్ ముగియడంతో,ప్రభుత్వ అధికారులు కూడా బొబ్బిలి కోటకు చేరుకొని ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.పోలీస్, రెవెన్యూ,మున్సిపల్,ఎంపీడీవో, ఎలక్ట్రిసిటీ,వైద్య ఆరోగ్యశాఖ, డి ఆర్ డి ఏ వెలుగు మరియు మెప్మా లాంటి ముఖ్యమైన శాఖల అధికారులు,ఉద్యోగులు బొబ్బిలి కోటకు చేరుకొని,నూతన ఎమ్మెల్యే బేబీనాయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు కూడా బేబీ నాయన ను కలిసారు. బేబినాయన వచ్చిన ప్రతి ఒక్కరిని ఆయన పేరుపేరునా పలకరిస్తూ, కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.మరి కొద్ది రోజులు పాటు బొబ్బిలి కోటలో కోలాహలం తప్పదని ప్రతి ఒక్కరి అభిప్రాయం.కోటలో పండగ వాతావరణం కొట్టొచ్చినట్లు కనబడుతోంది. శుక్రవారం ఎమ్మెల్యే బేబినాయన ను కలిసిన వారిలో బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు, ఎంపిడిఓ పి. రవికుమార్, యుటిఎఫ్ రాష్ట్ర ప్రతినిధి విజయ గౌరి తదితరులు ఉన్నారు.



# సీజ్ చేసిన బైక్.. రౌడీ షీటర్ చేతికా..!

(మొదటి పేజీ తరువాయి)

తనిఖీలు చేపట్టారు. పత్రాలు లేని వాహనాల్ని సీజ్ చేయడం, అల్లరి మూకల్ని హెచ్చరించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే రౌడీషీటర్ల వంటి వారి ఇళ్లలో సోదాలు జరిపి, స్థానికుల్లో భయాందోళన లేకుండా చేయడమే ఈ కార్డెన్ సెర్చ్ లక్ష్యం.

**యశ్వంత్ చేతికి ద్విచక్ర వాహనం**

పోలీసుల తనిఖీల్లో సుమారు 13అనాథరైజ్డ్ వాహనాలు పట్టుబడగా, ఓ వాహనాన్ని తక్షణమే స్టేషన్‌కు తరలించాల్సి వచ్చింది. ఆ సమయంలో ఇద్దరు కానిస్టేబుళ్ల సూచనతో స్థానిక రౌడీషీటర్ గుర్రాల యశ్వంత్ చేతికి అధికారులు ఓ వాహనాన్ని అప్పగించి స్టేషన్ వద్ద పెట్టేయమన్నారు. అయితే యశ్వంత్ ఆ వాహనంపై చక్కర్లు కొడుతూ, స్టంట్‌లు చేస్తూ అందర్నీ భయపెట్టేలా జిగ్‌జాగ్ డ్రైవింగ్‌తో ఫోర్త్‌టౌన్ స్టేషన్‌లోకి దూసుకుపోయాడు. ఆ సమయంలో రోడ్డుపై ఓ కానిస్టేబుల్ సైతం యశ్వంత్ రైడ్‌ను చూసి ఆందోళన చెందాడు. అంతేకాకుండా తాను చేసిన రీల్స్‌ను ఇన్‌స్టా, ట్విట్టర్ వంటి సోషల్ మీడియా ఖాతాల్లో పెట్టగా లక్షల మంది చూశారు. ఆ నోటా ఈ నోటా ఈ విషయం నగర పోలీస్ కమిషనర్ దృష్టికి వెళ్లింది. దీంతో ఈ నెల 2న ఈస్ట్ ఏసీపీ, డీసీపీ%-%1ను విచారణ జరిపించాలని సీపీ ఆదేశించారు.

**తప్పు చేసింది ఒకరు..కేసు మరొకరిపై..**

రౌడీషీటర్లను అదుపులో పెట్టాల్సిన పోలీసులు తాము సీజ్ చేసిన వాహనాన్ని నేరుగా షీటర్ చేతికే అప్పగించడంపై అనేక విమర్శలు తలెత్తాయి. ఆ సమయంలో జరగరానిదేమైనా జరిగితే ఎవరిది బాధ్యత అంటూ ఆ వీడియోను టీడీపీ నేతలు అప్పటికే వైరల్ చేయించారు. ఇదిలా ఉంటే ఈ విషయమై ఎక్కడ తమ పరువు పోతుందేమోనన్న భయంతో రౌడీషీటర్‌పై పోలీసులు గంజాయి కేసు నమోదు చేశారని సమాచారం. వాహనంలో గంజాయి దొరికిందంటూ ఇరికించినట్టు ప్రచారం జరుగుతోంది. పత్రాల్లేని వాహనాన్ని స్టేషన్‌కు తీసుకు వెళ్లాలని పోలీసులు కోరితేనే యశ్వంత్ తీసుకు వెళ్లాడని, తిరిగి ఆయనపైనే కేసులు పెట్టడం ఎంత వరకు సబబని ఆయన కుటుంబ సభ్యులు ప్రశ్నిస్తున్నట్టు తెలిసింది. తమకు జరిగిన అన్యాయాన్ని కోర్టులో చెబుతామని కూడా వారు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే సదరు ఫోర్త్‌టౌన్ పోలీసుల తీరుపై మాజీ/తాజా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఇప్పటికే అనేక ఆరోపణలు చేశారు. వైసీపీ జెండాల్ని వాహనాల్లో మోస్తూ ఊడిగం చేస్తున్నారని, ఉద్యోగం మానేసి వైసీపీ కండువాలు కప్పుకోవాలంటూ గతంలో వ్యాఖ్యానించారు. గతంలోనూ ఈ స్టేషన్‌లోనే అనేక అక్రమ కేసుల ఉదంతాలు బయటపడ్డాయి. ఇప్పుడు బయట పడిన యశ్వంత్ స్టంట్ వీడియో చూస్తే ఎమ్మెల్యే వ్యాఖ్యలు నిజమేనని ఒప్పుకోక తప్పదు. ఈ ఉదంతంలో బాధ్యులపై చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## నూతన ఎమ్మెల్యే బేబినాయనను కలిసిన

# విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు



**బొబ్బిలి, జూన్ 7, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం బేబీ నాయన ని విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు శుక్రవారం కలవడం జరిగింది.ఈ మేరకు బేబినాయన కు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల విషయాలు చెప్పడం జరిగింది. మన విషయంపై ఎమ్మెల్యే బేబినాయన పాజిటివ్ గా స్పందిస్తూ లోకేష్ దగ్గర తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తానన్నారు. విజయనగరం జిల్లా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల తరపున బేబీ నాయన కి కృతజ్ఞతలు తెలిపారు.

# 9 నుండి 11 వరకు జరిగే శ్రీశ్రీ మోదకొండమ్మ జాతరకు వచ్చే భక్తులుకు పాడేరు పోలీసు వారు ఇచ్చే సూచనలు

## స్టేషన్'హౌస్ ఆఫీసర్ నవీన్ కుమార్

పాడేరు, జూన్ 7, మేజర్‌న్యూస్: ట్రాఫిక్ నిబంధనలు . అరుకు, పెదబయలు, ముంచింగుపుట్టు నుండి విశాఖపట్నం , జి మాడుగల వెళ్ళవలసిన వాళ్ళు ఆడారి మెట్ట వద్ద నుండి వంతాడపల్లి మీదుగా వెళ్లవలెను. జి మాడుగుల నుండి విశాఖపట్నం , ఆరుకు వెళ్ళ వలసిన వాలు సెంటన్స్ స్కూల్ మీదుగా నక్కలపుట్టు నుండి వెళ్ళవలెను. విశాఖపట్నం నుండి అరుకు, పెదబయలు వెళ్ళ వలసిన వాళు వంతాడపల్లి నుండి అడారిమెట్ట నుండి వెళ్ళ వలెను. విశాఖపట్నం నుండి జి. మాడుగుల వెళ్ళ వలసిన వాళ్ళు నక్కలపుట్టు నుండి సెంటెన్స్ స్కూల్ మీదుగా వెల్లవలెను. పాడేరు గ్రామస్తులు కి సంబంధించిన వాహనాలు %ఎజూఎశీ% ఆఫీస్ నుండి డిగ్రీ కాలేజీ మీదుగా సినిమా హాల్ జంక్షన్ నుండి వెళ్ళ వలెను హెవీ లోడ్ వెహికల్స్ ఏవి కూడా తేదీ 8.6.2024 నుండి 11.6.2024 వరకు పాడేరు ఘాట్ రోడ్డు నుండి రావటానికి అనుమతి లేదు. పార్కింగ్ ప్లేసెస్ జి మాడుగుల నుండి వచ్చే భక్తులు స్కూల్ ఎదురుగా వున్న స్థలం లో మీ వాహనాలు పార్కింగ్ చేసుకోవలెను. విశాఖపట్నం, చోడవరం నుండి వచ్చే భక్తులకు బిస్మిల్లా ఫంక్షన్ హాల్ ఎదురుగా వున్న ఖాళీ స్థలం మరియు పెట్రోల్ బంక్ పక్కన వున్న ఖాళీ స్థలం లో మీ వాహనాలు పార్కింగ్ చేసుకోవలెను. అరకు, హుకుంపేట, పెదబయలు నుండి వచ్చే భక్తులు %జూాం% స్కూల్ లోపల వున్న స్థలం లో మీ వాహనాలు పార్కింగ్ చేసుకోవలెను. భక్తులు మీ వాహనాలను పార్కింగ్ ప్లేసెస్ లో మాత్రమే పార్కింగ్ చేయవలెను, లేని ఎడల మీ వాహనం చోరీ అయ్యే అవకాశం వున్నది.

ముఖ్య సూచనలు: జాతరకు వచ్చే భక్తులు ఎవరు కూడా విలువైన అభారణములు ధరించకూడదు మద్యం సేవించి ఎవరు ఆలయం లోపలి కి మరియు జాతరలోకి రాకూడదు జాతరకు వచ్చే భక్తులు చిన్న పిల్లలతో వచ్చినప్పుడు పిల్లల జేబులో మీ యొక్క ఫోన్ నెంబర్ రాసి వున్న స్లీప్ ను పెట్టవలెను, పిల్లల్ని ఒంటిరిగా విడిచి పెట్టరాదు పోలీసు వారు ఇచ్చే సూచనలు పాటించవలెను జాతరలో ఎవరు ఎటువంటి తగాదాలు కు వెళ్ళకూడదు మహిళలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించకూడదు లఈ నిబంధనలు అతిక్రమించిన ఎడల వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకొంతమని పోలీస్ శాఖ అధికారులు హెచ్చరించారు.

# ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపిన అధికారులు



**మెలియాపుట్టి, జూన్ 7, మేజర్‌న్యూస్:** పాతపట్నం ఎమ్మెల్యేగా గెలిచిన మామిడి గోవిందరావు (ఎంజీఆర్ ) కు శుక్రవారం తామర గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహం నందు మెలియాపుట్టి ఎంపీడీవో జీ. భాస్కరరావు తో పాటు పలువురు మండల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతో పాటు ఈ ఓ పి ఆర్ డి తారకేశ్వరి, సూపర్డెంట్ తిరుపతి పట్నాయక్, గణేష్, పంచాయతీ కార్యదర్శి శివాజీ తదితరులు ఉన్నారు.

# దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వ సేవలను సద్వినియోపరుచుకోవాలి



**ఆనందపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** దివ్యాంగులందరూ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ అందిస్తున్న పలు సేవలను సద్వినియోపరుచుకోవాలని జిల్లా సహిత విద్యా విభాగము సమన్యాయ కర్త బి గీత పేర్కొన్నారు.సమగ్ర శిక్ష విశాఖపట్నం సహిత విద్యా విభాగం 2024-2025 విద్యా సంవత్సరం ప్రత్యేక అవసరాలు గల పిల్లల గుర్తింపు మరియు నమోదు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం ఆనందపురం మండలం సహిత విద్యా విభాగం ఉపాధ్యాయులు కలమట శ్రీనివాస్ రావు,ఐ. నాగమణి దుక్కవానిపాలెంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా సహిత విద్యా విభాగం సమన్వయకర్త బి.గీత పాల్గొన్నారు ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులందరును పాఠశాల లో నమోదు చేయాలని వారిని మండల భవిత కేంద్రంలో ప్రభుత్వం అందచేస్తున్న ఫిసియోథెరపీ , ట్రాన్స్ పోర్ట్, ఎస్కార్ట్, గర్ల్స్ స్టైఫెన్డ్, మరియు వీల్ చైర్స్, ట్రై సైకిల్, వినికిడి పరికరాలు, ఎమ్మార్ కిట్స్ , ఇంటి వద్దనే విద్య వంటి వివిధ సేవలుపొందగలరని తెలియజేశారు. తల్లిదండ్రులు దివ్యాంగ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి భవిత కేంద్రంకు పంపించాలని కోరారు.

## గిరిజన విప్లవ స్వాతంత్ర్య సమరయోధుడు

# గంటం దొర శత వర్ధంతి



**విశాఖపట్నం, జూన్ 7, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలోని టీసీఆర్ అండ్ టీఎం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జి.చినబాబు మరియు సిబ్బంది ఈ రోజు ఘనంగా నివాళులు అర్పించారు. 07.06.2024న. గానర్లపాలెం గ్రామానికి చెందిన గాం గంటం దొర బగత గిరిజన వర్గానికి చెందిన బట్టపనుకుల గ్రామ మున్సిఫ్. గూడెం డిప్యూటీ తహసీల్దార్ బాస్టియన్ ఆయనను గ్రామ మున్సిఫ్ పదవి నుంచి తొలగించారు. అంతేకాకుండా, గ్రామ మున్సిఫ్ పదవి నుండి తొలగించబడిన తరువాత కూడా అద్దెలు వసూలు చేసినందుకు బాస్టియన్ గంటం దొరను చిత్ర హింసలు పెట్టినట్లు వార్తలు వచ్చాయి, బాస్టియన్ వేధింపుల కారణంగా అతను 1922-24 రంప తిరుగుబాటులో పాల్గొన్నాడు, వ్యక్తిగతంగా, బ్రిటిష్ దళాలకు వ్యతిరేకంగా అనేక విజయవంతమైన సాయుధ దాడులకు నేతృత్వం వహించిన జమదార్ పొన్నుస్వామి ఆధ్వర్యంలోని ప్రత్యేక పోలీసు అధికారి 1924 జూన్ 7 న కొయ్యూరు మండలం సింగదర అనే ప్రదేశంలో చంపబడ్డారు. బ్రిటీష్ వలస పాలన చేస్తున్న అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా ఆయన అలుపెరగని స్ఫూర్తి, ధైర్యసాహసాలు ప్రతి భారతీయ గిరిజన పోరాటానికి స్ఫూర్తినిస్తాయి.

## శ్రీ చోడమాంబిక అమ్మవారిని దర్శించుకున్నా

# ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండలంలో పేరుగాంచిన శ్రీ చోడమాంబిక అమ్మవారిని నూతనంగా జరిగిన ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన యలమంచిలి ఎమ్మెల్యే సుందరుపు విజయ్ కుమార్ శుక్రవారం శ్రీ చోడమాంబిక అమ్మవారిని దర్శించుకోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ నాయకులు కర్రి వెంకటరమణ,వడిశల సన్యాసి నాయుడు, కర్రి నాగేశ్వరరావు అచ్చుతాపురం మండలం కాపు సంఘం అధ్యక్షులు గెంజి రామకృష్ణ, కాకి శ్రీను అల్లు దేముడు పోలారుపు సన్యాసి రావు గెంజి అప్పలరాజు వడిశల సూర్య చంద్ర రావు చోప్పా దుర్గా తెలుగుదేశం జనసేన బీజేపీ కార్యకర్తలు యువకులు మహిళలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అబద్ధాలతో పాలన చేసిన జగన్‌కు బుద్ది చెప్పారు

## - గత ఐదేళ్లలో ఇబ్బంది పడిన కార్యకర్తలకు న్యాయం చేస్తా - ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ

**దేవరాపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** అబద్దాలతో పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు నివాసం వద్ద శుక్రవారం రాత్రి ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత ఐదేళ్లలో పార్టీ శ్రేణులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పని చేస్తానన్నారు. చంద్రబాబు హయాంలో చేసిన అభివృద్ధి పనులకు జగన్ ప్రభుత్వం ఒక పైసా ఇవ్వలేదన్నారు. గతంలో చేసిన పనులకు 22 శాతం వడ్డీతో బిల్లులు మంజూరుకు కృషి చేస్తానన్నారు.కార్యకర్తలకు అండగా ఉంటూ ఇచ్చిన హామీలను తూ. చా తప్పకుండా అమలు చేస్తానన్నారు.మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు,పైలా ప్రసాదరావు,పార్టీ ఇంచార్జి పీవీజీ కుమార్ తో పాటు పదవికి త్యాగం చేసి వచ్చి పని చేసిన కిలపర్తి భాస్కరరావులకు బండారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు బండారును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైలా ప్రసాదరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు,పైలా హరి, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, బంధం అప్పలరాజు, గుల్లిపల్లి మురళి, సబ్బవరపు మాలిబాబు, అల్లు అబద్దం, అవుగడ్డ కోటిపల్లి నాయుడు, పోతల రాజునాయుడు, రెడ్డి బలరాం తదితరులు పాల్గొన్నారు.



# 50వేల విలువైన సమాగ్రిని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అందజేత



**విజయనగరం కలెక్టరేట్, జూన్ 7, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రోగుల వినియెగార్ధం, శ్రీ ధుర్భా వేణుగోపాల్, విజయలక్ష్మి దంపతులు తమ తల్లిదండ్రులైన కీ.శే. సూర్యనారాయణ మూర్తి,సూర్యకాంతం గార్ల జ్ఞాపకార్థం సుమారు 50,000/- విలువైన 3 స్ట్రెచర్ం ట్రాలీ లను శుక్రవారం బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరెంటెండెంట్ డా. సంబంగి అప్పల నాయుడు ఆర్.ఎం.ఓ డా.ఎన్ .సురేష్ బాబు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ బాలాజీ పాణిగ్రాహి పాల్గొని వేణుగోపాల్ దంపతుల సహయ సహకాలకు గాను ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది.

# త్వరలో అన్నా క్యాంటీన్లు

పలాస/మందస, జూన్ 7, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం లో త్వరలో అన్నా క్యాంటీన్లు ప్రారంభం అని పుకార్ షికారు చేస్తుంది ఏది ఏమైనప్పటికీ నిరుపేదలు అన్నం పెట్టేది ఒక్క అన్న క్యాంటీన్ అని ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తున్నారు తెలుగుదేశం పార్టీ అంటే ప్రజల పార్టీని చెప్పడం ఎటువంటి సందేహం లేదు, కూటమి ప్రభుత్వం ఆకలని తీర్చాలి అది ఒక్క తెలుగుదేశం పార్టీకి సాధ్యం.

## పాలవలస ఫీల్డ్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ ఎత్తివేత

### తిరిగి విధుల్లోకి చేరిన ఎఫ్ ఏ సత్యన్నారాయణ



గుర్ల, జూన్ 7, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గుర్ల మండలం పాలవలస గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పై సస్పెన్షన్ ఎత్తివే శారు. ఫీల్డ్ అసిస్టెంట్ గేదెల సత్యన్నారాయణ పై అసత్య ఆరోపణలు మోపి అధి కారులు సస్పెండ్ చేశారు. తనపై అధికారులు విధించిన సస్పెన్షన్ అన్యాయం మంటూ ఆయన హై కోర్ట్ ని ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ తరవాత సస్పెన్షన్ ఎత్తి వేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఉపాధి హామీ అధికారులకు హై కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా ఉపాధి హామీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉమా పర మేశ్వరి సస్పెన్షన్ ఎత్తివేసి శుక్రవారం జాయినింగ్ ఆదేశాలు ఇచ్చారు. సంబంధిత ఆదేశాల మేరకు ఫీల్డ్ అసిస్టెంట్ గేదెల సత్యన్నారాయణ శుక్రవారం విధుల్లోకి చేరారు. ఉపాధిహామీ పథకం జిల్లా పరిపాలన అధికారి బి. సత్యన్నారాయణ చేతుల మీదుగా జాయినింగ్ ఆర్డర్ తీసుకుంటున్న ఎఫ్ ఏ గేదెల సత్యన్నారాయణ

## నందివానివలస గ్రామసమీపంలో ఏనుగులు సంచారం

### పంట పొలాలకు వెళ్లేందుకు భయపడుతున్న రైతులు



గరుగుబిల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందివానివలస గ్రామ సమీపంలో శుక్రవారం ఏనుగులు సంచరిస్తునాయి. కొమరాడ, జియ్య మ్మవలస, మండలాల పరిధిలో సంచరించిన ఏనుగుల గుంపు మండల పరిధిలోని నందివానివలస గ్రామ సమీపంలోని పంట పొలాల్లో శుక్రవారం సంచరించాయి. అయితే నందివానివలస గ్రామ పరిసర ప్రాంతాలల్లోని పంట పొలాల్లో సంచరిస్తుండడంతో రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు భయాందో ళనలు వ్యక్తం చేస్తున్నారు. పంట పొలాల్లో సంచరిస్తున్న ఏనుగులు గుంపు అరటి పంటలను పాడు చేస్తుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పామాయిల్ తోటలోని మోటార్ పైపులను ధ్వంసం చేశాయని పేర్కొన్నారు. తక్షణమే ఈప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందుకు అధికా రులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## గ్రంథాలయంలో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు



దుంబ్రిగుడ, జూన్ 7, మేజర్‌న్యూస్: గత నెల 15 నుంచి స్థానిక జిల్లా శాఖ గ్రంథాలయాల్లో ప్రారంభిం చిన వేసవిజ్ఞాన శిబిరాలు శు క్రవారంతో ముగిశాయి. మూడు వారాలపాటు విద్యార్థు లు, చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించి శుక్రవారం ముగింపు రోజున స్థానిక ఎంపీడీవో చేతులమీదుగా చిన్నారులకు, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని ఎస్ సునీత ఉపాధ్యా యులు సింహాద్రి, కృష్ణకుమారి, సిబ్బంది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పూర్వ వైభవానికి పునరంకింతం కావాలని పిలుపునిచ్చిన స్వామి



విజయనగరం టౌన్, జూన్ 7, మేజర్‌న్యూస్: భవిష్యత్తులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించే తవరకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు, పార్టీ శ్రేణులకు జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, మాజీ పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ ఉద్యుక్తులను చేశారు. పార్టీ పూర్వ వైభవానికి పునరంకింతం కావాలని పిలుపునిచ్చారు. ఈరోజు స్థానిక సుజాత ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పార్టీ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఎన్నికలలో నాయకులు, కార్యకర్తలు, అందించిన సహకారం మరువలేనని అన్నారు. ఓటమి చెందినా కార్యకర్తలు అధైర్య పడవద్దని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో నాయకులు కార్యకర్తలు తన విజయాన్ని కాంక్షించి కృషి చేసిన అంశాన్ని మర్చిపోలేని ఎప్పటికైనా రుణం తీర్చుకుంటానని అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. ఈ మధ్య జరిగిన ఎన్నికలలో గెలుపొందిన వారిని చూసి అసూయ పడగొద్దని అన్నారు. సామరస్యంగా ఉంటూ సమయమనం పాటించాల్సిన సాంప్రదాయం అందరి పైన ఉందన్నారు. మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇన్నాళ్లు పార్టీ కోసం పార్టీ అభ్యర్థులుగా తమను గెలిపించేందుకు సేవలందించిన పార్టీ శ్రేణులకు పాదాభివందనాలని అన్నారు. తమకు గెలుపోటములు కొత్తేమీ కాదన్నారు. 2019లో అశోక్ గజపతిరాజు పై గెలుపొందిన అంశాన్ని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం సూపర్ 6 పథకాలను సమర్థవంతంగా శతశాతం అమలు చేయాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడు తూ ప్రజాస్వామ్యంలో ప్రజా తీర్పును శిరసావహించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ఫలితాలు తమకు నిరాశను కలిగించాయన్నారు. అయితే గెలుపోటములు సహజమేనన్న ధోరణితో ప్రజా తీర్పును హుందాగా స్వీకరిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలో ఎంతో శ్రమించి కష్టపడి అభివృద్ధి చేసిన కోలగట్ల వీరభద్ర స్వామి సేవలు మరువరానివన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న దాడులు గర్హణీయమని అన్నారు. ప్రతీకార చర్యలు చేపట్టకూడదని వైసీపీ శ్రేణులకు కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో మేయరు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, ముచ్చులయా యాదవ్, మండల పరిషత్ అధ్యక్షుడు మామిడి అప్పలనాయుడు, నగర పార్టీ అధ్యక్షుడు ఆసపు వేణు, మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, జోనల్ ఇన్చార్జిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగుసిన శాఖా గ్రంథాలయ విజ్ఞాన వేసవి శిక్షణ శిబిరాలు

### ముఖ్య అతిథిగా తహశీల్దార్ సరోజిని

అచ్చుతాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్: శాఖ గ్రంథాలయం అచ్యుతాపురం లో పాఠశాల విద్యార్థులకు మే 15వ తేదీ నుండి ఏడో తేదీ వరకు జరుగుతున్న వేషవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ సరోజినీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి దేవరాయలు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ బుచ్చిరాజు అచ్యుత స్కూల్ కరస్పాండెంట్ శేషు ఉపాధ్యాయులు వెంకట అప్పారావు పాల్గొన్నారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్ కు దూరంగా ఈ 24 రోజులు దూరంగా ఉండేందుకు వేసవిజ్ఞాన శిబిరంలో ఉపయోగపడిందని తాసిల్దారు సరోజిని అన్నారు. విద్యార్థులు గ్రంథాలయాలను ఉపయోగించుకుంటే భవిష్యత్తులో వారు ఎదుర్కొనే కాంపిటేటివ్ ఎగ్జాములు సులభతరం అవుతాయని మండల విద్యాశాఖ అధికారి అన్నారు. మాకు చిన్నప్పుడు ఇలాంటి అవకాశాలు తక్కువగా ఉండేవని గ్రంథాలయంలో ఈ ఏర్పాట్లు చాలా బాగున్నాయి అని బుచ్చి రాజు అన్నారు. సందర్భంగా అచ్యుత స్కూల్ కరస్పాండెంట్ శేషగిరి మాట్లాడుతూ పిల్లలు తమ పాఠశాల ముగిసిన తర్వాత ఒక గంట పాటు గ్రంథాలయం వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు వివిధ కాంపిటేటివ్ ఎగ్జామ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను గ్రంథాలయం అందుబాటులో ఉంటుందని




ఈ సదుపాయాన్ని పాఠకులు వినియోగించుకోవాలని మారిశెట్టి వెంకట అప్పారావు కోరారు. సందర్భంగా నిర్వహించిన పోటీలలో డ్రాయింగ్ కుంచాసాయి శ్రీ, గుదే జ్యోతిక అపర్ణ, వ్యాసరచన కుంచా సాయి శ్రీ హేమ కిరణ్ అలాగే పోటీల్లో పాల్గొన్న 45 మందికి కూడా బహుమతి ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమాన్ని దిగ్విజయం చేయడంలో సహకరించిన వారందరికీ గ్రంథాల అధికారి దొడ్డి కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుత స్కూల్ తెలుగు టీచర్ మాధవి 24 రోజులు కూడా కార్యక్రమంలో అచ్యుత స్కూల్ పిల్లలను గ్రంథాలయాన్ని తీసుకువచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనేటట్లు చేశారు.

# నిలిపివేసిన ఉపాధి హామీ పనులు పునరుద్ధరణ చేయాలి

- ఉపాధిహామీ పనులు ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలి
- లేదా భృతి ఇవ్వాలి సిఐటియు డిమాండ్



అచ్చుతాపురం, జూన్ 7, మేజర్‌న్యూస్: అచ్చుతాపురం మండలం పెదపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులు వారంరోజులుగా నిలుపుదల చేయడంతో ఈ రోజు పెదపాడు చచివాలయం వద్ద నిరసన తెలియజేసి సచివాలయ కార్యదర్శి కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపా ధ్యక్షులు ఆర్. రాము మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం చట్టం ప్రకా రం ప్రతి కుటుంబానికి వంద రోజులు పనులు కల్పించాలని లేదంటే భృతి ఇవ్వా లని చట్టంలో ఉందని వారం రోజులుగా పెదపాడు గ్రామంలో ఉపాధి కూలి పను లు నిలుపుదల చేయడంతో దళితులు ,పేదలు, రైతులు, కౌలు రైతులు పనులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇంతవరకు తీవ్ర ఎండల్లో పనిచేసి వర్షాలు పడేసరికి పనులు అప్పుడు అన్యాయం వెంటనే అధికారులు చొరవ తీసు కొని చట్ట ప్రకారం ప్రతి కుటుంబానికి వంద రోజులు పనులు కల్పించి బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్ర మంలో సముద్రాలు, లక్ష్మి, అప్పలనరసమ్మ, ఈశ్వరమ్మ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# పలాస నియోజవర్గం పసుపుమయం

### పలాస నియోజకవర్గ ప్రజలు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీషకు పట్టం కట్టడంతో పసుపుమయంగా మారింది

పలాస/మందస, జూన్ 7, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం పసుపుమయంగా మారింది పలాస నియోజకవర్గ ప్రజలు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గౌతు శిరీషకు పట్టం కట్టడంతో పసుపుమయంగా మారింది. 2019 ఎన్నికల్లో మంత్రి అప్పలరాజుకు 17 వేల మెజార్టీ ఇచ్చిన ఓటర్లు 2024 ఎన్నికల్లో ఊహించని విధంగా శిరీషకు 41,255 ఆధిక్యత వచ్చేలా చేశారు. జిల్లా నుంచి మహిళా ఎమ్మెల్యేగా శాసనసభలో తొలిసారి అడుగుపెట్టడానికి అవకాశమిచ్చారు. పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘం, పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో 2,19,348 మంది ఓటర్లు ఉన్నారు. ఈవీఎంల ద్వారా 1,37,276, పోస్టల్ బ్యాలట్ల ద్వారా 3677 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో తెదేపా తరపున పోటీ చేసిన గౌతు శిరీష ఓటమి చెందినా పట్టు సాధించడానికి శక్తివంచన లేకుండా పని చేశారు. ప్రతి మండలం, అన్ని గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి కార్యకర్తలు, నాయకుల్లో మనోధైర్యం నింపారు. నామినేషన్ వేసినప్పటి నుంచి పక్కా ప్రణాళికతో ప్రచారం నిర్వహించి నియోజకవర్గంలో శ్రేణులు సమష్టిగా పని చేసేలా కృషి చేశారు. పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘంలో 14,814, పలాస మండలం 4,150, మందస 6,103, వజ్రపుకొత్తూరు 14,216 ఓట్ల మెజార్టీ సాధించారు. 2019 ఎన్నికల్లో ఆమెకు మందస మండలంలో ఓట్ల శాతం తగ్గి తొమ్మిది వేల మెజార్టీ



వచ్చింది. 2024లో 14,216 ఓట్ల ఆధిక్యత రావడంతో కంచుకోటగా మార్చేశారు. పలాస–కాశీబుగ్గ పురపాలక సంఘంలో గత ఎన్నికల్లో రెండు వేలకు పైగా..ప్రస్తుతం 14,814 ఓట్ల మెజార్టీ సాధించారు. పలాస మండలంలో 4,150, మందస మండలంలో 6,103 ఓట్ల ఆధిక్యత లభించింది. విద్యుత్తు, నిత్యావసర సరకులు, పెట్రో ధరలు పెరగడం, ఉపాధి అవకాశాలు లేకపోవడం, జీడి రైతులకు మద్దతు ధర ఇవ్వకపోవడం, తిత్లీ తుపాను పరిహారం అందించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం, పొలాలకు వంశధార నీరు రాకపోవడం వంటి పలు కారణాలు మంత్రి అప్పలరాజు ఓటమికి దారి తీశాయి. శిరీష 41,255 ఆధిక్యత సాధించడంతో పలాస నియోజకవర్గంలో తెదేపాకు పూర్వ వైభవం.

# ఘనంగా ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం వేడుకలు




పాయకరావుపేట, జూన్ 7, మేజర్‌న్యూస్: పాయకరావుపేట శాఖా గ్రంథాలయంలో మే నెల 15 నుండి ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు వేడుకలు శుక్రవారం తో ఘనంగా ముగిసాయని గ్రంథాలయాధికారి వామల లక్ష్మణరావు పేర్కొన్నారు.

తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్. ఆచార్యులు అధ్యక్షత న జరిగిన ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా స్థానిక జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.ఎస్.భవాని హాజరయ్యారు.ఈ సందర్భంగా సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో విద్యార్థులకు పలు అంశాల పై శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్ లు ఎస్.సీతారామమూర్తి,వై.అచ్యుతరావు,ఎన్.టి. సీతారామమూర్తిలను గ్రంథాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు.అనంతరం సమ్మర్ క్యాంపులో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్.వి.రత్నం మాష్టారు,యోగా టీచర్ ప్రసాద్, పాఠకులు సూర్యనారాయణ,తాళ్ళరావు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తకు అవసరమన్నా తలుపు తట్టండి అందుబాటులోనే ఉంటా

### మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

కే కోటపాడు, జూన్ 7, మేజర్‌న్యూస్: మాడుగుల నియోజకవర్గంలో ఏ కార్యకర్త ఇబ్బంది పడకూడదని ఏ అవసరం ఉన్న 24 గంటలు తాను అందుబాటులోనే ఉంటానని మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. శుక్రవారం స్థానిక జీఎస్ఎం ఫిల్లింగ్ స్టేషన్ వద్ద మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని వాటిని పక్కనపెట్టి మన భవిష్యత్తు తరాలకు ఏమి చేయాలో ఆలోచనతో ముందుకు వెళ్దాం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గా చంద్రబాబు ఈనెల 12వ తేదీన ప్రమాణ స్వీకారం అయిన వెంటనే మాడుగులలో ఎక్కడ ఏమి చేయాలో, అవసరం ఎక్కడ ఉందో తెలుసుకొని ముందుకు సాగుతానని అన్నారు. తన గెలుపుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాడుగుల తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాద్ రావు, పీవీ జి కుమారు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు లు



మాట్లాడుతూ, ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి వెంటే నడుస్తూ ఆయన అడుగుజాడల్లో మాడుగుల నియోజకవర్గాన్ని ముందుకు తీసుకువెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తి వెంకట రమణ. సబ్బవరపు రామునాయుడు, లెక్కల మల్లేశ్వరరావు, లెక్కల అవతార మూర్తి, వి ఎస్ నాయుడు, బోజంకి సూర్యనారాయణ, డోకల నరసింహమూర్తి, దాడి ఎరుక నాయుడు. కసిరెడ్డి అప్పలనాయుడు. జూ రెడ్డి రాము, కన్నూరు సూర్యనారాయణ. బండారు నరసింహనాయుడు. కోటన ఈశ్వరరావు. పైలా అమ్మాజీ. బాలి బోయిన సంతోష్. కదుపుట్ల రామ

# వినాశన పాలనకు ప్రజలు స్వస్తి పలికారు

### మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ



దేవరాపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో వినాశన పాలన పోవాలని ప్రజలు కసిగా, పట్టుదలతో పని చేశారని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దేవరాపల్లి మండలంలో పర్యటించిన ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాశీపురంలో మండల టీడీపీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఇంటి వద్ద శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.మండల నలుమూలల నుంచి వచ్చిన కూటమి శ్రేణులు ఎమ్మెల్యే బండారును ఘనంగా సత్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలోఎమ్మెల్యే బండారు మాట్లాడారు. భారీ మెజారిటీతో గెలిపించిన కూటమి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మాడుగుల నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధిపై అధికారులతో సమీక్ష చేసి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పైలా ప్రసాదరావు, పోతల పాత్రునాయుడు, శరకాన సూర్యనారాయణ, వై. కరుణాకరరావు, కొమర బాబు రావు, పెద్దాడ వెంకట రమణ, అవుగడ్డ కోటిపల్లి నాయుడు, చల్లా నానాజీ జనసే న మండల అధ్యక్షులు గొర్రుపోటు రామూర్తి నాయుడు, బీజేపీ మండల అధ్యక్షులు కాళ్ళ ప్రసాద్, కాశీపురం సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ముగిసిన వేసవివిజ్ఞాన శిబిరం

- శాఖగ్రంధాలయ నిర్వహకులు మధుసూదనరావు
- విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేత



గరుగుబిల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శాఖాగ్రంధాల యంలో నిర్వహిస్తున్న వేసవివిజ్ఞాన శిబిరము కార్యక్రమం శుక్రవారంతో ముగి సింది. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగముగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈమేర కు ఉయ్ లవ్ రీడింగ్ లో భాగముగా వ్యాకరణ పోటీలను నిర్వహించారు. అదేవి ధంగా క్రీడాపోటీల్లో భాగంగా చదరంగం, క్యారంబోర్డు తదితర ఆటల పోటీలను నిర్వహించామని శాఖా గ్రంధాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు తెలిపారు. అదే విధంగా ప్రతిరోజు వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించామని ఈసందర్భంగా మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు కార్యక్రమంను నిర్వహించడం జరిగింద దన్నారు. ఈవేసవి విజ్ఞాన శిబిరంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారని పేర్కొన్నారు.

## వసతిగృహాల్లో దోమలమందు పిచికారి

### పరిశీలించిన పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్



గరుగుబిల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, కళాశాలలో శుక్రవారం దోమల నివారణ మందును గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో స్ప్రేయింగ్ చేయించారు. ఈమేరకు దోమల మందు నివారణ స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ రాబోయే సీజన్ లో గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జ్వరాలు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు స్ప్రేయింగ్ దోహద పడుతుందన్నారు. హాస్టల్ లో అన్ని గదులు,టాయిలెట్ రూమ్స్ కు , స్ప్రేయింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. మలేరియా, డెంగ్యూ సోకకుండా దోమల మందును పిచికారి చెయ్యడం జరుగుతుం దన్నారు. ఈకార్యక్రమలో ప్రిన్సిపాల్ సంధ్యారాణి, వైద్య సిబ్బంది వెంకటలక్ష్మి, హెల్త్ అస్టెంట్ రామక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి సామ్రాజ్యం అంతం

# జగన్ చరిత్ర ఇప్పటితో సమాప్తం

### మాడుగుల నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణ మూర్తి



కె కోటపాడు, జూన్ 7, మేజర్‌న్యూస్: జగన్ చరిత్ర ఇప్పటితో ముగిసినట్లేనని, ఆయన చేసిన అవినీతి ప్రజలు తెలుసుకొని ఆయనకు ముగింపు పలికారని మాడు గుల నియోజకవర్గం ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం ఉద యం కె కోటపాడు జె ఎస్ ఎమ్ పిల్లింగ్ స్టేషన్ వద్ద స్థానిక విలేకరులతో సమా వేశం జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్ చేసిన లోపాలను ఎత్తిచూపారు. జగన్ ని ప్రజలు నమ్మలేదని నిజాయితీ లేదు కాబట్టే ప్రజలు జగన్ ని తిరస్కరించారని చెప్పారు. రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా చేశారని, కక్ష సాధింపులతోనే ఈ ఐదేళ్లు పరిపాలన కొనసాగించారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక మహా సముద్రం అని, రాష్ట్రానికి ఏమి కావాలన్నా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తీసుకు రాగలరని అన్నారు. దాంతో నియోజకవర్గాల్లో అభివృద్ధికి ఆటంకం లేకుండా ముందుకు సాగించగలమన్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకాలు నిరుద్యోగులకు ఉపాధి మౌలిక సదుపాయాలు కల్పన ముందుగా అందిస్తామన్నారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు. పి వి జి కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్, జూ రెడ్డి రాము తదితరులు ఉన్నారు.

## శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు

### ముఖ్యఅతిథిగా ఎంఈఓ నాగేంద్ర



నర్సీపట్నం అర్బన్, జూన్ 7, మేజర్‌న్యూస్: శాఖా గ్రంథాలయం, నర్సీపట్నం నందు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం ముగింపు సమావేశము గ్రంథాలయ ఆదికారిణి పి. దమయంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. ఈనాటి సమావేశమునకు విశ్రాంత గ్రంథాలయధికారి మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిధిగా. జి వి డి.నాగేంద్ర, హాజరైయ్యారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు . కె.వి సుబ్బారావు, (సోషల్) సిహెచ్ రాంకుమార్, కోటవురట్ల ప్రధానోపాధ్యాయిని ఎం లక్ష్మి,, ఎర్రవరం, (సోషల్) చుక్కల రాము, హాజరైనారు. గ్రంథాలయ వేసవి శిక్షణ శిబిరాలు ముగింపు సందర్భంగా ఎంఈఓ నాగేంద్ర మాట్లాడుతూ వేసవి సెలవుల్లోనే కాకుండా అవకాశం వున్న ప్రతిదీనము గ్రంధాలయంనకు వచ్చి జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని,.వేసవి విజ్ఞాన శిబిరాలు మన జ్ఞానాని పెంచుతాయని అనుకున్న లక్ష్యం చేరుకోగలమని అన్నారు. ఎర్రవరం సోషల్ ఉపాధ్యాయులు చుక్క.రాము తాను గ్రంథాలయం వలెనే ఉద్యోగం సాధించానని చెప్పారు. కొమరవోలు సోషల్ ఉపాధ్యాయులు రాంకుమార్ సెల్ఫోన్ లకు దూరంగా ఉండి, పుస్తకాలుకు దగ్గరగా ఉండాలని కోరారు. కోటవురట్ల ప్రధానోపాధ్యాయిని లక్ష్మి నిశ్శబ్ద వాతావరణంలో చదువు చక్కగా ఉంటుందని అన్ని జ్ఞాపకం వుంటాయని చెప్పారు.విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.వి సుబ్బారావు క్రమశిక్షణతో కూడిన చదువు మనల్ని ఉన్నత స్థానంలో నిలబెడుతుందని అన్నారు. సమ్మర్ క్యాంపు కి సహకరించిన రిసోర్స్ పర్సన్స్ అందరకు జ్ఞాపికలు అందించడమైనది.విజేతలకు ఎంఈఓ నాగేంద్ర చేతులమీదుగా బహుమతి ప్రదానం చేశారు. గ్రంధాలయధికారిణి పి. దమయంతి ఈ కార్యక్రమంనకు సహకరించిన విలేఖరులకు మరియు తల్లిదండ్రులకు, పాఠకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాడంగి గ్రంథాలయంలో వేసవి శిక్షణా శిబిరం ముగింపు వేడుక



**బాడంగి. జూన్ 7. మేజర్‌న్యూస్:** బాడంగి గ్రంథాలయంలో 24 రోజులు పాటు నిర్వహించిన వేసవి శిక్షణా తరగతులు ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారంముఖ్య అతిథిగా విచ్చేసిన బాడంగి మండల విద్యా శాఖాధికారి రాజరాజేశ్వరి మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణా తరగతులు వినియోగించుకున్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ శిక్షణా తరగతులు మీ తరగతి గదులలో మీకు బాగా ఉపయోగపడతాయి అని వీటిని సద్వినియోగం చేసుకున్నందుకు విద్యార్థులను వారికి ఉన్నతమైన నైతిక విలువలు గురించి తెలియపరిచి స్పోకెన్ ఇంగ్లీష్ ను నేర్పిన ప్రధాన ఉపాధ్యాయుడు వై రవిబాబును కంప్యూటర్ బేసిక్స్ పై శిక్షణ ఇచ్చిన గ్రంథాలయ అధికారి దుర్గాప్రసాద్ ను ఆమె అభినందించారు తదుపరి విద్యార్థినీ విద్యార్థులకు ఆమె చేతిలు మీదుగా బహుమతులు అందజేశారు గ్రంథాలయాలధికారి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ఈ వేసవి శిక్షణా తరగతులు ముఖ్య ఉద్దేశం విద్యార్థి దశ నుండే గ్రంథాలయాలను వినియోగించుకోవడం వల్ల విజ్ఞానంతో కూడిన మంచి ఉద్యోగాల సాధించవచ్చు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో వారితో పాటు బాడంగి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రహీమ్, విద్యార్థినీ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

## టిడిపి నాయుకులుకు రామ్ మాలిక్ నాయుడు పరామర్శ

**మెరకముడిదాం, జూన్ 7, మేజర్‌న్యూస్ :** చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి. కళా వెంకటరావు కుమారుడు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి కిమిడి.రామ్ మాలిక్ నాయుడు శుక్ర వారం మెరకముడిదాం మండల పర్యటనకు వచ్చారు. ఈ సందర్భంగా కొన్నాళ్లు కిందట అస్వస్థత కు గురైనా గొట్టిపల్లి మాజీ సర్పంచ్ సుంకరి. సత్యనారాయణ పరామర్శించారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు అలాగే ఎన్నికలు ముందు కారు ఆక్సిడెంట్ లో తీవ్ర గాయాల పాలైన కొర్లాం గ్రామానికి చెందిన తెలుగు దేశం నాయకుడు ఉత్తరావల్లి. సత్యారావు ను కూడా పరామర్శించి ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా రామ్ మాలిక్ నాయుడు మాట్లాడుతూ, తెలుగు దేశం కుటుంబ సభ్యులకు ఎలాంటి కష్టం వచ్చినా ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని తెలుగు దేశం కేడరు కు ధైర్యం చెప్పారు. రామ్ మాలిక్ నాయుడు వెంట పి.ఏ లు వెంకట నాయుడు, నాగేశ్వరరావు లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మెరక ముడిదాం మండల మాజీ మండలాధ్యక్షులు తాడ్డి.సన్యాసి నాయుడు,కోట్ల.మోతీలాల్ నాయడు, మండల తెలుగు దేశం పార్టీ నాయకుడు తాడ్డి. చంద్ర శేఖర్, పులుగుమ్మి సర్పంచ్ తలచుట్ల. ఈశ్వరరావు,చెల్లాపురం సర్పంచ్ రెడ్డి.వరం మండల తెలుగు దేశం నాయుకులు మండల.రమణ మోహన రావు కెంగువ.ధనుంజయ,భాస్కర రాజు, చల్లా . శ్రీరాం, పి.సన్యాసి రావు, బంగారి . నాయడు, లక్ష్మణరావు, కె.నరసింహ మూర్తి, పి.సత్యారావు, ఆర్. ఆనంద్,రెడ్డి.భాస్కర రావు శివ డాక్టరు.పొడుగు.కృష్ణ, మజ్జి.శ్రీను, దామందుల.సత్య నారాయణ, బొండా.సుందరరావు పాల్గొన్నారు.

## జ్ఞాన నిధులు గ్రంథాలయాలు



**రామభద్రపురం, జూన్ 7, మేజర్‌న్యూస్:** స్థానిక రామభద్రపురంశాఖా గ్రంథాలయంలో వేసవిలో విద్యార్థులకు పఠనంతో పాటు పలు రకాల పోటీలను గత 40 దినాలుగా కొనసాగాయని గ్రంథాలయ నిర్వాహకురాలు శ్రీమతి సత్యవాణి తెలిపారు. ఈ ముగింపు కార్యక్రమానికిరామభద్రపురం మండల విద్యాశాఖ అధికారి- 1 శ్రీ తిరుమల ప్రసాద్, ప్రముఖ కవి, రచయిత, రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీ కె. దాలినాయుడు, విప్లమామిడిపల్లి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ శివుడు, అదే పాఠశాలకు చెందిన అప్పలనాయుడు మాస్టర్, రామభద్రపురం పూడి వీధి పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుని , యుటిఎఫ్ రాష్ట్ర మహిళా బాధ్యురాలు శ్రీమతి విజయ గౌరీ లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. విద్యార్థుల చేత పద్య పఠనం గా ఉంచారు. కథలను చెప్పించారు. సాధారణ జ్ఞానంపై కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. వారి వేసవిలో ఏ ఏ గ్రంథాలు చదివారో వాటిని వివరించమని తెలిపారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి శ్రీ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ విజ్ఞాన నిధులు మన గ్రంథాలయాలు అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన దాలినాయుడు మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కొన్ని నీతి పద్యాలను విశ్లేషిస్తూ పఠనం చేస్తూ వినిపించారు.పిల్లలు పఠనాన్ని అలవర్చుకోవాలని, జీవితంలో ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్థిగా గ్రంథాలయాలను సందర్శించాలని గ్రంథాలను చదవాలని శ్రీమతి విజయ గౌరీ విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం గ్రంథాలయ నిర్వాహకురాలు సత్యవాణి ఆహ్వానిత ఉపాధ్యాయులు చేత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించారు.

## పుడమి తల్లి సంరక్షణకు నవధాన్యాల పంపిణీ



**పూసపాటిరేగ, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండలంలోని ఎరుకొండ గ్రామంలో ఉన్న సెంటాన్స్ జ్యోతి నిలయానికి చెందిన సంస్థ నిర్వాహకులు సమకూర్చిన భూ సంరక్షణకు వినియోగించే నవధాన్యాలను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా ఆర్థిక సహకారాన్ని శుక్రవారం అందించారు..140 ఎకరాలలో వినియోగించే ఈ నవధాన్యాలను1400 కిలోల సామాగ్రిని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా రైతులకు అందజేశారు.ముఖ్యంగా కొబ్బరి, రైతులకు గాను మినప, పెసర, ఉలవ, మొక్కజొన్న, తెల్ల మొక్కజొన్న, గోంగూర, పాలకూర, తోటకూర బెండ వంటి నవధాన్య సామాగ్రిని సమకూర్చగా, వాటిని కొబ్బరి, వరి సాగు చేస్తున్న రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కమల తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలిపివేత

**పూసపాటిరేగ, జూన్ 7, మేజర్‌న్యూస్ :** మండలంలోని నాతవలస విద్యుత్తు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా శనివారం నిలిపి వేస్తున్నట్లు విజయనగరం విద్యుత్ సబ్ డివిజన్ ఆపరేషన్ గ్రామీణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి సురేష్ బాబు తెలిపారు. చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమంలో భాగంగా ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని పూసపాటిరేగ, పూసపాటి పాలెం, కొప్పెర్ల, పాత కొప్పెర్ల, పేరాపురం, నడిపల్లి, ఎరుకొండ, పసుపం, మర్రిపేట, కొల్లాయి వలస,, తిప్పలవలస, కిలుగు పేట, వెల్దురు, కాలపు రెడ్డి పేట, కోనాడ గ్రామాలకు చెందిన వారు సరఫరా అందుబాటులో ఉండదని గ్రహించాలని ఈ ఈ ఓ ప్రకటనలో తెలిపారు.

# టి బి వ్యాధి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి జాయింట్ డాక్టర్ రమేష్

**లక్కవరపుకోట, జూన్ 7, మేజర్‌న్యూస్:** :రాష్ట్రము లో ప్రతి ఒక్కరు టి బి (ట్యూబర్ కులోసిస్ )రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ టి బి నివారణ సెక్షన్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రమేష్ అన్నారు శుక్రవారం ఎల్ కోట పీ ఎచ్ సి ని జిల్లా టి బి కాంట్రోల్ యూనిట్ అధికారిని డాక్టర్ కె రాణి తో కలిసి సందర్శించారు ఈ సందర్భముగా పీ ఎచ్ సి వైద్యులు సిబ్బందితో సమావేశం నిర్వహించి టి బి వ్యాధీ గ్రస్తులు పెరగకుండా గ్రామాలలో అవగాహనా కార్యక్రమాలు ఎలా నిర్వహించాలో సూచించారు పొగ త్రాగడం మద్యపానం తాగటం కలుసీత వాతావరణం లో జీవిచడం పౌష్టిక ఆహారం తీసుకోక పోవడం వలన వ్యాధి నిరోధక శక్తీ తగ్గి ఊపిరి తిత్తులు బలహీనం అవడం వలన టి బి వస్తుంది అని టి బి డాట్స్ అనె మందులు వాడటం ద్వారా మంచి ఆహార నియమాలు పాటించడం ద్వారా తగ్గిపోతుందని ఐతే ఊపిరి తిత్తులు ప్రభావితం



కాకుండా ఎల్లప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఎల్ కోట సచివాలయాన్ని సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేసారు ఈ కార్యక్రమం లో డక్టర్ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లు పై చెత్తాచెదారంతో గ్రామాలు



**వంగర, జూన్ 7, మేజర్‌న్యూస్:** కంపుకోడుతున్న గ్రామాలు,ఎటుచూసినా చెత్త చెదారం, మరోవైపు దుర్గంధం,ఇదీ మండలంలోని మడ్డువలస నిర్వాసిత గ్రామాలలో పరిస్థితి ఈవిధంగా ఉన్నాయి.ప్రాజెక్టు వల్ల కొన్ని వేల ఎకరాలకు నీరందించి వారి బాగోగులకు ఎంతో ఉపయోగ పడుతున్న ఈ ప్రాజెక్ట్,ఈ డ్యాంలోముంపునకు గురైన గ్రామాల్లో వేల కుటుంబాల వారు పూర్తిగా నిరాశ్రయులయ్యారు.కొత్త గానిర్మించు కొన్న కొత్త గ్రామాల్లో ఇప్పటకీ కూడా సౌకర్యాలు లేక గ్రామాల్లో ప్రజలుఇబ్బందులు పడుతున్నారు.గ్రామాలకు సరిపడే స్థలాలు లేక పోవటం,రైతులకు పశువులు కట్టేందుకు కొన్ని గ్రామాల్లో పసు శాలలు లేక పోవటం,అంతే కాకుండా,ఈ కొత్త గ్రామాల్లో ఇళ్ళల్లో చెత్తా, చెదారాన్ని పెంటలు వేసు కొనటానికి స్థలాలు లేక పోవటం తో రోడ్లు మీదనే చెత్తా, చెదారం తదితర కోల్లు రోతలు వేసుకొనేందు స్థలాలు లేవు. దీంతో నలుగురు వెల్లే ప్రధాన తారు,తదితరరోడ్లు మీదన వీటిని వేయటం వల్ల దుర్గంధ మైన కంపు తో గ్రామాల్లో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.పరిసరాల్లో ఈ విధంగా కంపుకొడుతున్న ప్పటకీ,నిర్వాశితలలో కనీసంరైతుల కైననూ రోతలు,చెత్తను వేసు కొనేందుకుసరిపడే స్థలాలు లేనందున ఆయా గ్రామాల పరిస్థితులు దుస్థితి ఈ విధంగా ఉంది. మడ్డువలస. ప్రాజెక్టులో మగ్గూరు, కొట్టిశ, లక్ష్మింపేట గుడివాడ అగ్రహారం, దేవకి వాడగ్రామాలు పూర్తిగాను గ్రామాలు, భూములు పూర్తిగా ముంపునకు గురయ్యాయి.అంతే కాకుండాపటువర్ధనం, గీతనాపల్లి, చినదేవకివాడ, పెదదేవకివాడ, నూకలవాడ, విపిఆర్ పేట,నరేంద్ర పురం గ్రామాలు పాక్షికంగాను ముంపునకు గురయ్యాయి.ఈ గ్రామాల్లో పటువర్ధనం, గీతనాపల్లి,నూకలవాడ గ్రామాలవారు గ్రామాలు ముంపునకు గురికాక పోవటం వల్ల నిర్వాసిత కుటుంబాలు వారు అచ్చటనే ఉన్నారు.ఈ ప్రాజెక్టులో ముందుగా పూర్తిగా సర్వస్వం కోల్పోయిన మగ్గూరు, కొట్టిశ, లక్ష్మింపేట, గుడివాడ అగ్రహారం దేవకివాడ గ్రామాల వారికినాడు 2002లో నిర్వాసిత గ్రామాల సమీపాన గలగ్రామాల వద్దను ఇల్ల స్థలాల ఇచ్చారు. నిర్వాసిత లకుఇల్లస్థలాలు కేటాయించారు. అక్కడ ఇచ్చిన ఇల్ల స్థలాలు చాలీ,చాలని స్థలాలు కేటాయించటం తో అప్పటికి.ఉన్నటువంటి కుటుంబాల వారికి ఒక్క ఇల్ల నిర్మాణం వరకే స్తాలాలు కేటాయించటంతో మెట్ట మగ్గూరు, ఓని మగ్గూరు, కొట్టిశ ,లక్షింపేట, దేవకువాడ, చిన దేవకి వాడ తదితర గ్రామాలు వారు కొత్త స్థలాల్లో 2240 కుటుంబాల వారు కొత్త గ్రామాలను ఏర్పాటుచేసుకొన్నారు. కొత్త గ్రామాలు ఏర్పాటు చేసుకొన్న వద్ద ను సరిపడేస్థలాలు కేటాయించక పోవటం వల్ల ఈ గ్రామాల వారుకి పశువులు శాలలు, చెత్తా, చెదారం, రోతలువేసు కోవటానికిజి స్థలాలు లేక పోవటంతో, ప్రధాన అర్ అండ్ బీ రోడ్డు తదితర ప్రజలు తిరిగే ప్రదేశాల్లో వీటిని వేయక తప్పక పోవటం వల్ల రోడ్లు మీదనే వేయటంతో ప్రజలు,ప్రయాణీకులు కంపు భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈకొత్త గ్రామాలలో పెంటకుప్పలు,పశువులు శాలలు నిర్మించు కొనేందుకు నిర్వాసితులకు అదనంగా స్థలాలు కేటాయించాలని ఆయా గ్రామాల వారు ప్రభుత్వాన్ని కోరు తున్నారు.

# వినాశన పాలనకు ప్రజలు స్వస్తి పలికారు

### మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ

**దేవరాపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో వినాశన పాలన పోవాలని ప్రజలు కసిగా , పట్టుదలతో పని చేశారని మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దేవరాపల్లి మండలంలో పర్యటించిన ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాశీపురంలో మండల టీడీపీ అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఇంటి వద్ద శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.మండల నలుమూలల నుంచి వచ్చిన కూటమి శ్రేణులు ఎమ్మెల్యే బండారును ఘనంగా సత్కరించారు.అనంతరం జరిగిన సమావేశంలోఎమ్మెల్యే బండారు మాట్లాడారు. భారీ మెజారిటీతో గెలిపించిన కూటమి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మాడుగుల నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధిపై అధికారులతో సమీక్ష చేసి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పైలా ప్రసాదరావు, పోతల పాత్రునాయుడు, శరకాన సూర్యనారాయణ, వై. కరుణాకరరావు, కొమర



బాబురావు,పెద్దాడ వెంకట రమణ, అవుగడ్డ కోటిపల్లి నాయుడు, చల్లా నానాజీ జనసేన మండల అధ్యక్షులు గొర్రుపోటు రామూర్తి నాయుడు, బీజేపీ మండల అధ్యక్షులు కాళ్ళ ప్రసాద్, కాశీపురం సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్, ఎర్రన్న విగ్రహాలకు పాలాభిషేకం చేసిన తెదేపా నాయకులు

**సంతబొమ్మాళి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం సంతబొమ్మాళి లో దివంగత ముఖ్య మంత్రి ఎన్టీఆర్ దివంగత కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు తెదేపా నాయకులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. రాష్ట్రం లో ఎన్నికల కోడ్ అమలు లో ఉన్న నేపథ్యంలో నాయకులు విగ్రహాలు కు ముసుగులు వేసి ఉంచారు. అయితే ఎన్నికల కోడ్ గురువారం తో ముగిసింది. ఈ మేరకు తెదేపా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు విగ్రహాలు పై ముసుగులు తొలగించి సుబ్రపరచి పాలాభిషేకం చేయమని తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు సంతబొమ్మాళి పంచాయతీ కి చెందిన నాయకులు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న నందమూరి తారక రామారావు, కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు ముసుగులు తొలగించి పాలాభి షేకం చేశారు.అనంతరం విగ్రహాలు కు పూల దండలు వేసి విజయకేతనం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం కూచెట్టి



కాంతారావు,చల్ల జగ్గారావు, అల్లు రమేష్ కుమార్ కూచెట్టి భాను ప్రకాష్, తంగి భాస్కరరావు, పప్పు కృష్ణరావు,పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు




**పాలకొండ, జూన్ 7, మేజర్‌న్యూస్:** స్థానిక పాలకొండ శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అభ్యుదయ రచయిత, ఉత్తరాంధ్ర ఉద్యోగ సంఘాల కన్వీనర్ భరత్ భూషణ్ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలోనే స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు అందరూ బాగా చదివి సమాజానికి ఉపయోగపడాలని చెప్పారు.విశ్రాంతి ఉపాధ్యాయుని, సామాజిక కార్యకర్త శాంతిశ్రీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని బాగా వినియోగించుకోవాలని తెలియజేశారుసంస్కృతి పండితులు బౌరోతు శంకర్రావు మాట్లాడుతూ పుస్తకాలను పోటీ తత్వంతో చదివి ఆ జ్ఞానం ద్వారా తాను బాగుపడుతూ పదిమందికి ఆదర్శంగా ఉండాలని తెలియజేశారు. పిల్లలకు బహుమతి ప్రదానం ముఖ్య అతిథులు ప్రధానం చేశారు వరుసగా చిత్ర లేఖనం లో సాయి ప్రణతి,ఉదయ్ ,భరత్ వ్యాస రచన లో భరత్, ఉదయ్, కావ్య, నృత్యం లో అమృత,హారిక,కార్తిక్, మట్టి బొమ్మల తయారీలో సాయి,భార్గవ్ కుమార్ , భరత్,నిఖిల్ ,ఖో ఖో పోటీలో హారిక, కావ్యశ్రీ ,ఉదయ్ ,నవదీప్,గణేష్ ,భార్గవ్,శృతి ,ప్రతి రోజూ తప్పకుండా వచ్చిన బాబు గీతిక ప్రణవ్ సాయి కి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం జరిగింది. గ్రంథాలయ అధికారి బబ్బురు గణేష్ బాబు సహాయకుడు ఈశ్వర్ ఎక్కువ మంది పాఠకులు , అభిమానులు పాల్గొన్నారు.

### ఘనంగా ముగిసిన గ్రంథాలయ

## వేసవి విజ్ఞాన శిబిరం



**దేవరాపల్లి, జూన్ 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన దేవరాపల్లి శాఖా గ్రంథాలయం లో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు ఉత్సవం శాఖా గ్రంథాలయ అధికారి ఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యా శాఖాధికారిని ఉషారాణి గ్రంథాలాయాల ఆవశ్యకతను తెలుపుతూ, గ్రంథాలాయాలను చక్కగా వినియోగించుకొని తల్లిదండ్రులుకు మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని తెలిపారు. కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కొట్టాన రాంబాబు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాలు విద్యార్థులలో నిబిడీకృతమైన నైపుణ్యాలను వెలికితీయడానికి ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం గత నెల 15 నుండి 7 తేదీ వరకూ 24 రోజులు పాటు జరిగిన వివిధ కార్యక్రామాలలో పాల్గొన్న విద్యార్థులకు నిర్వహించిన వివిధ విద్యా విషయక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మండల విద్యా శాఖాధి కారిణి ఉషారాణి చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రమణ, వరదపురెడ్డి వెంకట రమణ, ఉషోదయ స్కూల్ మాస్టర్ సందీప్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**బాడంగి, జూన్ 7, మేజర్‌న్యూస్:** గజరాయన వలస సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో గజరాయనివలస, బాడంగి,ముగడన్యూ కోల్నీ, డొంకినవలస రైల్వే స్టేషన్, కు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివెయ్యడం జరుగుతుందని మండల విద్యుత్ అధికారి శ్రీనివాసరావు తెలిపారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ లైన్ కిందన ఉన్న చెట్టు కొమ్మలు తొలగించడం జరుగుతున్నది కనుక విద్యుత్తు వినియోదారులు అందరూ విద్యుత్ అంతరాయనకి సహకరించాలని ఆయన కోరారు.

## విజ్ఞానానికి గ్రంథాలయాలు దోహదం



**మెలియాపుట్టి, జూన్ 7, మేజర్‌న్యూస్:** విజ్ఞానానికి, మనో వికాసానికి గ్రంథాలయాలు విద్యార్థులకు దోహదపడతాయని ఎంఈఓ ఎస్ దేవేందర్ రావు అన్నారు. మెలియాపుట్టి గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతుల ముగింపు వేడుకలు శుక్రవారం జరిగాయి. ముఖ్య అతిథిగా ఎంఈఓ ఎస్ . దేవేందర్ రావు పాల్గొని వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నలంద పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ జే. ప్రతాప్, గ్రంథాలయ అధికారి అనురాధ, మహిళా పోలీస్ భారతి, ప్రియాంక ,మణికంఠ ,సంతు ,గోపి ,ధనుంజయ, హేమలత తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన కొట్యాడ ఉపాధ్యాయులు



**లక్కవరపుకోట, జూన్ 7, మేజర్‌న్యూస్:**మండలం లోని కొట్యాడ జడ్పీ హై స్కూల్ ఉపాధ్యాయులు ఎచ్ ఎం పద్మావతి అద్వర్యం లో తమ పిల్లల్ని ప్రభుత్వ జడ్పీ స్కూల్ లో చేర్పించాలని కోరుతు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా తమ పాటశాలలో చదివిని విద్యార్థుల పదవ తరగతి ఫలితాల్లో సాధించిన మార్క్స్ ను ప్రదర్శిస్తూ బ్యానరును తల్లి దండ్రులకు చూపిస్తూ మీ పిల్లల్ని మాకు అప్పగించండి వారిని ఉత్తమంగా తీర్చి దిద్ది మీకు అప్పగిస్తాము అని భరోసా ఇస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో అందరు ఉపాయాయుల పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

### చివరి కార్య క్రమంలో బహుమతి ప్రదానం




**తెర్లాం, జూన్ 7, మేజర్‌న్యూస్:** గత నెల 15 , వ తేదీ నుంచి ప్రారంభమైన వేసవి విజ్ఞాన శిబిరం కార్య క్రమం శుక్ర వారం తో ముగిసింది. 24 రోజుల పాటు జరిగిన కార్య క్రమంలో ప్రతీ రోజు ఏదో ఒక విజ్ఞాన కార్యక్రమం అందించిన గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి నీ పలువురు అభినందించడం విశేషం. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎం. ఈ. ఓ.-2 ఆర్.పాపారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం నుద్దేదించి మాట్లాడుతూ వేసవి సెలవులలో పిల్లలు పెడ దారిని పడకుండా ఈ విధమైన విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పిల్లలకు వివిధ రకాల పోటీలు ఏర్పాటు చేయడం వలన వారిలో చదువు పట్ల ఆసక్తి కలిగి విజ్ఞానం కోసం గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయించారు అని కొనియాడారు. అలాగే విశ్రాంతి మండల విద్యా శాఖాధికారి ఎం. సత్య నారాయణ మాట్లాడుతూ వేసవి. సెలవలు ఈ విధంగా పిల్లలు సద్వినియోగం చేసుకోవడం చాలా ఆనంద దాయక మన్నరు. అలాగే హై స్కూల్ ఉపాధ్యాయులు కె వి సు పలు అంశాలపై సూచనలు సలహాలు అందించారు. చివరగా గ్రంథాలయ అధికారి సి హెచ్ కృష్ణ మూర్తి జరిగిన 24 , రోజుల కార్య క్రమంలో భాగ స్వాము లై వారందరికీ పేరు పేరు నా ధన్య వాదాలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన వారి చేతుల మీదుగా పిల్లలకు బహుమతులు అందజేశారు.

## రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వాసి



**వంగర, జూన్ 7, మేజర్‌న్యూస్:** రాష్ట్ర చీఫ్ సెక్రటరీగాఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జలుమూరు వాసి ముద్దాడ రవిచంద్రను బాధ్యతలు చేపట్టారు. నరసన్నపేట నియోజకవర్గం పరిదిలోగల జలుమూరు మండలం “సవిరిగాం” గ్రామానికి చెందిన వెలమ కులానికి చెందిన ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్రకు అరుదైన అవకాశం లభించిందని చెప్పాలి. ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీగా సీఎంఓ కార్యాలయం చీఫ్ గా నియమించారు. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి స్వీకారానికి ముందుగానే ఆయన బాధ్యతలను స్వీకరించినట్లు తెలిసింది. ఈ క్రమంలో సవిరిగాం వాసికి అరుదైన అవకాశం రావడంతో రాష్ట్ర వెలమ సోదరులు పలువురు అభినందనలు తెలిపారు.

### ప్రతి నెల మా జీతాలు టైం కి ఇచ్చేలా చూడాలని ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేసిన ఏపీ టి ఎఫ్ నాయకులూ



**లక్కవరపుకోట, జూన్ 7, మేజర్‌న్యూస్:** రాష్ట్రము లోని ఉపాధ్యాయులని గత ప్రభుత్వము చాల ఇబ్బందులకు గురి చేసిందని తమకి నెల నెల సక్రమంగా జీతాలు కూడా ఇవ్వలేదని ఇకనుంచి అయినా తమకు జీతాలు నెల నెలా టైం కి ఇప్పించేందుకు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడాలని ఏపీ టి ఎఫ్ యూనియన్ నాయకులు గుమ్మడి శ్రీనివాసరావు కోరారు శుక్రవారం ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారిని ఎల్ కోట లోని ఆమె స్వగృహము లో మర్యాద పూర్వకంగా యూనియన్ సభ్యులు కలిశారు ఆమె కి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపి గత ప్రభుత్వం లో వారు ఎదుర్కొన్న సమస్యలను ఆమె కి వివరించారు వుపాధ్యాయుల సమస్య పరిష్కరానికి తనవంతు కృషి చేస్తాను అని లలిత కుమారి తెలిపినట్లు గుమ్మడి శ్రీనివాసరావు తెలిపారు .